https://www.sreechakranews.com


# శ్రీచక్ర

సంపుటి 7 | సంచిక 257 | కర్నూలు | గురువారం, 01 ఫిబ్రవరి 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 11 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## వికసిత భారతావనిని నిర్మించడమే లక్ష్యం



- గడచిన పదేళ్లలో ఎన్నో మైలురాళ్లు చేరుకున్నాం
- ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలు
- సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో స్వీకరించాం
- నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించాం
- తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం
- ఆసియా క్రీడల్లో అద్భుత ఫలితాలు సాధించిన క్రీడాకారులు
- తెలంగాణలో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేశాం
- 5జి నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నాం
- ఉభయసభలను ఉద్దేశించిన ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

2

## ఏపీలో మెగా డీఎస్సీకి కేబినెట్ ఆమోదం

### 6100 పోస్టులతో డీఎస్సీ నిర్వహణ

### అటవీశాఖలో 689 పోస్టుల భర్తీ

### వైఎస్ఆర్ చేయూత నాల్గో విడత నిధుల ఆమోదం



**అమరావతి,జనవరి31(శ్రీచక్ర) :**

ఆరు వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఉద్యోగాల భర్తీకి ఇవాళ భేటీ అయిన కేబినెట్‌లో అమోదం తెలిపింది. దీంతోపాటు మరిన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకుంది మంత్రివర్గం. వీటితోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలుకు ఆమోదం తెలిపింది. 6100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు మంత్రిమండలి చర్చించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అటవీ శాఖలో ఖాళీలను భర్తీ చేసేందుకు కూడా ఓకే చెప్పారు. 689 పోస్టుల భర్తీకి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ రెండింటికి సంబంధించిన నోటిఫికేషన్లు రానున్నాయి. వైఎస్ఆర్ చేయూత నాల్గో విడత నిధుల విడుదలకూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి 16న చేయూత కింద ఇచ్చే నిధులు ఐదు వేల కోట్ల రూపాయలను జగన్ విడుదల చేయనున్నారు. నోటిఫికేషన్ వచ్చే లోపు ఈ నిధులు విడుదల చేయాలని జగన్ భావిస్తున్నారు. విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో, ఉన్నత విద్యాసంస్థల్లో ఉన్న నాన్ టీచింగ్ స్టాఫ్ పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచింది. వారి పదవీ విరమణ వయసు ఇప్పటి వరకు 60 ఏళ్లుగా ఉంది. దాన్ని ఇప్పుడు 62 ఏళ్లకు పెంచబోతున్నారు. ఎస్ఐపీబీ తీర్మానాలకు ఓకే చెప్పింది కేబినెట్. ఇంధన రంగంలో రూ. 22 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ప్రతి గ్రామ పంచాయతీకి ఒ సెక్రటరీ ఉండాలని క్యాబినెట్ తీర్మానించింది. దీనికి సంబంధించిన **(మిగతా2లో..)**

## నగర ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి

### • ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్,జనవరి31(శ్రీచక్ర) :**

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియం త్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకో వాలని సూచిస్తూ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిష నరేట్ల పోలీస్ అధికారులు, మున్సిపల్ జోనల్ కమిషనర్ల సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలన్నారు. కన్సలెన్సీలకు బాధ్యతలు అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం చేయించాలని చెప్పారు. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించేందుకు వెంటనే తగినంత మంది హోంగార్డుల నియామకాలు చేపట్టాలని... మూడు నెలల్లోగా ఈ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డులను వెంటనే ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ విధులకు వారి సేవలను వాడుకోవాలని రేవంత్ కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో (పీక్ అవర్స్‌లో) లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తించే పోలీసులను గ్రేటర్ సిటీ ట్రాఫిక్ నియంత్రణ విధులకు వినియోగించుకోవాలన్నారు. సిటీలో పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. అందుకు అవసరమైన ప్రత్యేక పార్కింగ్ పాలసీని రూపొందించాలని అధికారులకు రేవంత్ కీలక సూచనలు చేశారు.

## లోక్‌సభ చివరి సమావేశాలు ప్రారంభం

### సంప్రదాయ గుర్రపుబగ్గీలో వచ్చిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, జనవరి31(శ్రీచక్ర) :**

17వ లోక్‌సభ చివరి సమావేశాలుబుధవారం నుంచి ప్రారంభమయ్యాయి, ఫిబ్రవరి 9వ తేదీ వరకూ కొనసాగే ఈ సమావేశాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభ మయ్యాయి. ఇక ఈ సమావేశాల నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ము .. ఉదయం రాష్ట్రపతి భవన్ నుంచి పార్లమెంట్‌కు సంప్రదాయ గుర్రపు బగ్గీలో వెళ్లారు. అనంతరం ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 9వ తేదీ వరకు ఈ సమావేశాలు కొనసాగనుండగా ప్రస్తుత లోక్‌సభకు ఇవే చివరి సమావేశాలు కావడం గమనార్హం. నూతన పార్లమెంట్ భవనంలో ఇవే మొదటి సమావేశాలు. ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ఈ సమావేశాలు ప్రారంభయ్యాయి. ఫిబ్రవరి 1న లోక్‌సభలో మధ్యంతర బ్జడెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

## రేషన్ దుకాణాల్లో మోడీ సెల్ఫీపాయింట్

**చెన్నై, జనవరి31(శ్రీచక్ర) :**

రాష్ట్రంలో 1500 రేషన్ దుకాణాల్లో మోదీ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర సహకార, ఆహారశాఖకు కేంద్ర ఆహార శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఉచిత బియ్యం పథకం ఈనెల నుంచి ఐదేళ్లకు పొడిగించారు. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనుండడంతో ఉచిత బియ్యం పథకాన్ని ప్రజలకు తెలిసేలా దేశవ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో ప్రధానమంత్రి ఫొటో ఉన్న సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోనూ 1500 రేషన్ దుకాణాల్లో ఈ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## నేటినుంచి అయోధ్యకు రోజువారీ విమానాలు

**చెన్నై, జనవరి31(శ్రీచక్ర) :**

చెన్నై నుంచి అయోధ్యకు ఫిబ్రవరి 1వ తేది నుంచి రోజువారీ విమానసేవలు ప్రారంభం కానున్నాయి. అదే సమయంలో చెన్నై సహా ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్, జైపూర్ తదితర నగరాల నుంచి శుక్రవారం నుంచి నడపనున్న రోజువారీ విమాన సేవలను కేంద్ర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా ప్రారంభించనున్నారు.

## జ్ఞానవాపిలో శివుడికి పూజలు

- **బేస్‌మెంట్ ప్రాంతలో పూజలకు కోర్టు అనుమతి**

**వారణాసి,జనవరి31(శ్రీచక్ర) :**

కాశీ కూడా హిందూవులదే.. వారణాసి పుణ్యక్షేత్రంలో ఉన్న జ్ఞానవాపి మసీదు బేస్ మెంట్ ప్రాంతంలో శివుడికి పూజలు చేసుకోవచ్చని వారణాసి కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. జ్ఞానవాపి మసీదుపై జరిగిన విచారణలో బుధవారం ఈ మేరకు తీర్పు వెల్లడించింది న్యాయస్థానం.కోర్టు తీర్పుతో హిందువులకు ఇది అతిపెద్ద విజయం అని కాశీవిశ్వనాథ ట్రస్ట్ తెలిపింది. దీంతో వారం రోజుల్లో పూజలు ప్రారంభిస్తామని కాశీవిశ్వనాథ ట్రస్ట్ ప్రకటించింది. జ్ఞానవాపి మసీదులో వారం రోజుల్లో శివుడికి పూజలు చేయటానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు లాయర్ శంకర్ జైన్. ఇకపై జ్ఞానవాపి మసీదులో శివుడికి పూజలు చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కోర్టు తీర్పు తర్వాత కాశీ విశ్వనాథుని ట్రస్ట్ స్పందించింది. వారం రోజుల్లో మసీదులోని వ్యాస్ కా టెఖానా ప్రాంతంలో ఉన్న హిందూ దేవతల విగ్రహాలకు పూజలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించింది. జ్ఞానవాపి మసీదులో బేస్‌మెంట్‌లో పూజలు చేసేందుకు హిందువులను బుధవారం వారణాసి కోర్టు అనుమతించింది. విశ్వనాధుని ఆలయం నుండి పూజారులు పూజలు నిర్వహించవచ్చని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మసీదు బేస్ మెంట్ లోకి ప్రవేశించకుండా నిరోధించే బారికేడ్లను తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) సర్వే సమయంలో ఈ ప్రాంతంలోకి ప్రవేశించకుండా బారికేడ్లను ఏర్పాటు చేయాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. కోర్టు ఆదేశాల మేరకు 1993కి ముందు తరహాలోనే బేస్‌మెంట్‌లో పూజలకు వెళ్లేందుకు అనుమతించాలని హిందూ పిటిషనర్ల తరుపు న్యాయవాదులు కోర్టును కోరారు. దీనిపై ఇంతేజామియా మసీదు కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. బేస్‌మెంట్ మసీదులో భాగమని స్పష్టం చేశారు. అక్కడ పూజలు చేయడానికి వీలు లేదన్నారు. బేస్‌మెంట్ మసీదులో భాగమని, అది వక్ఫ్‌బోర్డు ఆస్తి అని పేర్కొన్నారు. అక్కడ పూజలు చేయకూడదని వాదించారు.



# రక్షణ, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు

- **దిగ్విజయంగా ఆదిత్య ఎల్-1 మిషన్‌ను ప్రయోగం**

**న్యూఢిల్లీ, జనవరి31(శ్రీచక్ర) :**

ఆదిత్య ఎల్-1 మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. భూమి నుంచి 15 లక్షల కిలో మీటర్ల దూరంలో ఉన్న కక్షలోకి ఆదిత్య ఎల్-1 ప్రవేశించిందని ప్రశంసించారు. చంద్రుడి దక్షిణధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించిందన్నారు. దేశంలో 5జీ నెట్ వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. జి20 సమావేశంలో భారత్ విజయవంతంగా నిర్వహించిందని కొనియాడారు. కొత్త పార్లమెంటు భవనంలో తొలిసారి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. కొత్త పార్లమెంటులో తన తొలి ప్రసంగం అని తెలిపారు. రక్షణ రంగం, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు జరిగాయన్నారు. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించుకున్నామని, నారీ శక్తి వందన్ అధినీయం చట్టం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం స్థానాలు కేటాయించామని ఆమె చెప్పారు. ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారిగా 107 పతకాలు గెలుచుకుందని, ఆసియా పారా క్రీడల్లో కూడా భారత్ 111 పతకాలు సాధించిందని ముర్ము ప్రశంసించారు. భారత్‌లో తొలిసారిగా నమోభారత్ రైలును ఆవిష్కరించామని, పేదరిక నిర్మూలనే ప్రధాన లక్షంగా భారత్ ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. దేశంలో కొత్త క్రిమినల్ చట్టాన్ని తీసుకొచ్చామని, ఏక భారత్ శ్రేష్ట్ భారత్ నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటి అని, ఆత్మనిర్భర భారత్, మేకిన్ ఇండియా మన బలాలు అని, రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతా తాగునీటి వసతి కల్పిస్తున్నామని, ఉజ్వల కనెక్షన్లు పది కోట్లు దాటాయని వివరించారు. కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందించామని ముర్ము గుర్తుచేశారు. ఏడు లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశామన్నారు. సామాన్యులకు భారం పడకుండా పన్ను సంస్కరణలు చేపట్టామని స్పష్టం చేశారు.

# హేళన చేసిన వారు ఆత్మపరిశీలన చేసుకోవాలి

- **పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, జనవరి31(శ్రీచక్ర) :**

పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు గతంలో ప్రజాస్వామ్యాన్ని హేళన చేసే విధంగా పలువురు ఎంపీలు ప్రవర్తించారని.. వారు ఆత్మవిమర్శ చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ.. సమావేశాలు ఫలప్రదంగా జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కించపరిచే వారు, చివరి సెషన్‌లోనైనా ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రస్తుత 17వ లోక్‌సభకు ఇవే చివరి సమావేశాలు కానుండగా నూతన పార్లమెంటు భవనాన్ని ప్రారంభించాక తొలిసారిగా బ్జడెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదిలోనే లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బ్జడెట్‌ను ప్రవేశపెట్టనుంది. బుధవారం ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాలు ఫిబ్రవరి 9వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

# 7,094 మంది స్టాఫ్ నర్సులకు నియామకపత్రాలు

- **త్వరలోనే ఉద్యోగాల భర్తీ చేపడతామన్న సిఎం రేవంత్**

**హైదరాబాద్, జనవరి31(శ్రీచక్ర) :**

టీఎస్‌పీఎస్సీ ద్వారా త్వరలో ఉద్యోగాల భర్తీ చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన 7,094 మంది స్టాఫ్ నర్సులకు నియామకపత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ.. త్వరలో 15వేల పోలీసు ఉద్యోగాలూ భర్తీ చేయనున్నట్లు చెప్పారు. 'విద్యార్థుల త్యాగాల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉంది. పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూసే ప్రభుత్వం ఇది. ఆరోగ్య తెలంగాణ నిర్మించడంలో వారిదే కీలకపాత్ర. గడిచిన పదేళ్లలో తెలంగాణ యువత ఆకాంక్షలు నెరవేరలేదు. గత ప్రభుత్వం వాళ్ల కుటుంబసభ్యుల గురించి మాత్రమే ఆలోచించింది. తెలంగాణ కోసం పోరాడిన యువతపై కేసులు పెట్టి వేధించింది. కుమార్తెను ప్రజలు ఓడిస్తే వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన వారి ఉద్యోగాల గురించి కేసీఆర్ ఆలోచించలేదు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుంది. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనలో భాగంగా కొత్త ఛైర్మన్, సభ్యులను నియమించాం. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం' అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబి కస్టడీకి శివబాలకృష్ణ

- **8రోజులపాటు విచారించనున్న అధికారులు**

**హైదరాబాద్, జనవరి31(శ్రీచక్ర) :**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయి ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతించింది. ఎనిమిది రోజుల పాటు శివ బాలకృష్ణ ఏసీబీ కస్టడీలో ఉండనున్నారు. ఈ మేరకు బుధవారం శివ బాలకృష్ణను అధికారులు చంచల్‌గూడ జైలు నుంచి బంజారాహిల్స్ ఏసీబీ కార్యాలయానికి తరలించారు. ఈ విచారణలో మరిన్ని విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది. కాగా, రెరా కార్యదర్శి శివ శివబాలకృష్ణపై సస్పెన్షన్ వేటు పడిన సంగతి తెలిసిందే. శివబాలకృష్ సస్పెన్షన్‌పై హెచ్‌ఎండీఏ మెట్రో పాలిటన్ కమిషనర్ దాన కిశోర్ మంగళవారం రాత్రి ఉత్వర్వులు జారీ చేశారు. గతంలో మెట్రో రైల్ చీఫ్ జనరల్ మేనేజర్‌గా పని చేశారు శివ బాలకృష్ణ. రెరా ఇంచార్జి కార్యదర్శిగా కూడా పని చేశారు.

# ఏపీలో మెగా డిఎస్సీకి కేబినేట్ ఆమోదం

విధివిధానాలను త్వరలోనే ప్రకటించనున్నారు. మొత్తంగా ఏపీలో నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 6,100 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాక్‌లో మంత్రి వర్గ సమావేశం జరిగింది. పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ..6,100 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వైఎస్సార్ చేయూత 4వ విడతకు ఆమోదంతో ఫిబ్రవరిలో వైఎస్సార్ చేయూత నిధులు విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు రూ.5వేల కోట్ల నిధుల విడుదలకు ఆమోదం లభించింది. ఎస్ఐపీబీ ఆమోదించిన తీర్మానాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంధన రంగంలో 22 వేల కోట్ల పెట్టుబడుల ప్రాతిపాదనలకు ఆమోదం తెలిపింది. ప్రతి గ్రామ పంచాయతీకి పంచాయతీ సెక్రటరీ ఉండాలన్న నిర్ణయానికి ఆమోదం లభించింది. ఎస్ఈఆర్టీలోకి ఐబీ భాగస్వామ్యానికి కేబినెట్ ఆమోదం ఇచ్చింది. యూనివర్శిటీలు, ఉన్నత విద్యా సంస్థల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పదవీ విరమణ వయసు 60 నుంచి 62కు పెంచుతూ తీర్మానించింది. అటవీశాఖలో 689 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం ఇచ్చింది. నంద్యాల, కర్నూలు జిల్లాల్లో రెండు విండ్ పవర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో 600 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్జేయూకేటీకి రిజిస్ట్రార్ పోస్టు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.



# వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం

**న్యూఢిల్లీ,జనవరి31(శ్రీచక్ర) :**

వికసిత భారతావనిని నిర్మించే పనిలో గడిచిన పదేళ్లలో ఎన్నో మైలు రాళ్లు చేరుకున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయని అన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో చూస్తుందని.. దేశాభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. నూతన పార్లమెంటు భవనంలో తనది తొలి ప్రసంగమని చెప్పారు. భారత సంస్కృతి సభ్యత ఎంతో చైతన్యవంతమైనదని గుర్తు చేశారు.పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆమె ఉభయసభలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లలో దేశం సాధించిన పలు విజయాలను రాష్ట్రపతి ప్రస్తావించారు. విజయాలకు సంబంధించి ప్రభుత్వం చూపిన చొరవను ఆమె ప్రశంసించారు. దేశంలో లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించడంతో చట్ట సభల్లోవారి ప్రాతినిధ్యం 33 శాతం పెరుగుతుంది. ఆసియా క్రీడల్లో తొలిసారి 107 పతకాలు, పారా క్రీడల్లో 111 పతకాలను భారత్ సాధించింది. తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు అధిగమించి.. ప్రపంచమే మెచ్చేలా రాములవారి ఆలయాన్ని నిర్మించడంతో ఎన్నో ఏళ్ల భారతీయుల కల సాకారమైంది. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. తెలంగాణలో సమ్మక్క - సారక్క గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేశాం. దేశంలో 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది. అందుకు తగినట్లు టెక్నాలజీలో మార్పులు తీసుకొచ్చాం. రక్షణ, అంతరిక్ష రంగాల్లో కొత్త ఆవిష్కరణలు జరిగాయి. కొత్త క్రిమినల్ చట్టాలను ఆమోదించుకున్నాం. భగవాన్ బిర్సాముండా జన్మదిన్నాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నాం. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. సూర్యుడిపై ప్రయోగాల్లో భాగంగా ఆదిత్య ఎల్ - 1 మిషన్ విజయవంతం అయింది. జీ 20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించాం' అని ముర్ము తన ప్రసంగంలో ప్రస్తావించారు. 'దేశ అభివృద్ధి యువశక్తి, నారీ శక్తి, రైతులు, పేదలు అనే స్తంభాలపై ఆధారపడి ఉంది. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నాం. సౌర విద్యుదుత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. నా చిన్నప్పటి నుంచి గరీబీ హటావో నినాదాలు వింటున్నా. ప్రస్తుతం దేశంలో పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం జరుగుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటిగా ఉంది. రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతటా తాగునీటి వసతి కల్పిస్తున్నాం. 10 కోట్లకుపైగా ఉజ్వల కనెక్షన్లు, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించాం. రూ.7 లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశాం. సామాన్యులపై భారం పడకుండా ట్యాక్సుల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. 2 కోట్లకుపైగా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు. 4.10 కోట్ల మందికి ఇళ్లు నిర్మించి ఇచ్చాం. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 10 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయమందిస్తున్నాం. కరోనా, యుద్ధాల ప్రభావం ధరల పెరుగుదలపై పడకుండా జాగ్రత్తపడ్డాం. రష్యా - ఉక్రెయిన్, ఇజ్రాయెల్ - పాలస్తీనా యుద్ధాల వేళ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశాం. పదేళ్లలో ఆదివాసీ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాం. ఆయా ప్రాంతాలకు శుద్ధ జలాలు అందిస్తున్నాం. ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గౌరవస్థానం కల్పించాం' అని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. చైనాలోని హాంగ్‌జౌలో గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో భారత ఆటగాళ్లు సాధించిన విజయాలను ద్రౌపది ముర్ము గుర్తుచేశారు. 2018లో ఇండోనేషియాలోని జకార్తా, పాలెంబాంగ్‌లలో గెలిచిన 70 కంటే ఎక్కువగా భారత్ 107 పతకాలు సాధించిందని ఆమె ప్రశంసించారు. భారత ప్లేయర్లు సునాయాసంగా 100కి పైగా పతకాలను సాధించి చరిత్ర సృష్టించారని కొనియాడారు. 2018 ఆసియా క్రీడల్లో 8వ స్థానంలో నిలిచిన భారత్ గతేడాది క్రీడల్లో నాలుగవ స్థానంలో నిలిందని గుర్తుచేశారు. పతకాల పట్టికలో చైనా, జపాన్, దక్షిణ కొరియా తర్వాతి స్థానంలో ఇండియా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. గతేడాది భారత్ విజయాలతో నిండిందని, అనేక విజయాలు ఉన్నాయని ఆమె ప్రస్తావించారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ప్రస్తావించారు. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న మొట్టమొదటి దేశంగా నిలిచిందన్నారు. జీ20 సమ్మిట్‌ను భారత్ విజయవంతంగా నిర్వహించిందని చెప్పారు. ఆసియా గేమ్స్‌లో 100కు పైగా పతకాలు, అటల్ టన్నెల్ ప్రారంభంతో పాటు పలు విజయాలను ఆమె పేర్కొన్నారు.

# కెటిఆర్‌పై మాణిక్యం పరువనష్టం నోటీసులు

**హైదరాబాద్,జనవరి31(శ్రీచక్ర) :**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌ను కొడుకు అని సంబోధిస్తూనే కాంగ్రెస్ పార్టీ నేత మాణిక్యం ఠాగూర్ షాక్ ఇచ్చారు. కొడుకుకు పరువు నష్టం నోటీసు పంపినట్టు మాణిక్యం ఠాగూర్ తెలిపారు. కేటీఆర్ తన ఫామ్ హౌస్‌లో ఉల్లాసంగా గడుపుతూ ఉండొచ్చు కానీ 7 రోజుల్లో నోటీసుపై స్పందించాలని మాణిక్యం ఠాగూర్ కోరారు. కేటీఆర్ 7 రోజుల్లో స్పందించకపోతే కోర్టుకు వెళ్తామని తెలిపారు. జనవరి 28న సిరిసిల్లలో కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై మాణిక్యం ఠాగూర్ నోటీసులు ఇచ్చారు.

# టీడీపీ అధికారంలోకి రావడం తథ్యం!!

- **నియోజకవర్గ అభివృద్ధి "పులివర్తి నాని" భాధ్యత..!!**
- **మినీ మేనిఫెస్టోకు అద్భుత ఆదరణ!!**
- **టీడీపీ మహిళా నేత "పులివర్తి సుధారెడ్డి"**





**తిరుపతి రూరల్, జనవరి 31(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ 2024లో పక్కాగా అధికారంలోకి వస్తుందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి స్పష్టం చేశారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని"" బాబూ ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ 'కార్యక్రమంలో భాగంగా బుధవారం పాకాల మండలం, దామలచెరువు పంచాయతీలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి పంచాయితీ, గ్రామాలలో సమస్యలు తీరుతాయని పులివర్తి సుధారెడ్డి అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పులివర్తి నాని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.

**నియోజకవర్గ అభివృద్ధి పులివర్తి నాని బాధ్యత..**

చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచి దాదాపు 30ఏళ్లు అవుతుందని ఒక్క అవకాశం ఇస్తే పులివర్తి నాని అభివృద్ధికి అర్థం చెపుతానని ఆమె అన్నారు . డ్రైనేజీ, కాలువల సమస్యలు, రోడ్ల సమస్యలు, తుఫాన్లకు కొట్టుకుపోయిన బ్రిడ్జిల నిర్మాణం, రైతాంగం సమస్యలు నియోజకవర్గన్ని పట్టి పీడిస్తీన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 9 ఏళ్లుగా పరిస్థితులు మరింత దారుణంగా తయారయ్యాయని దుయ్యబట్టారు. ఒక్క అవకాశం ఇస్తే ప్రతి ఇంటి పెద్ద కొడుకులా నియోజకవర్గాన్ని అని విధాలా అభివృద్ధి పరుస్తారని వివరించారు.

**మినీ మేనిఫెస్టోకు అద్భుత ఆదరణ..**

మహానాడు వేదికగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు అద్భుతమైన ఆదరణ లభిస్తోందని పులివర్తి సుధారెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ.1.22 లక్షలు ఆర్థికసాయం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు అదనంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలుగుతుందని చెప్పారు. రాష్ట్ర సంపద పెంచాలన్న, పేదలకు పంచాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో టీటీడీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపేవారు వాహన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి





- జిల్లా కలెక్టర్ డా.జి .సృజన, డీటీ శ్రీధర్

**కర్నూలు జనవరి 31(శ్రీచక్ర) :**

రోడ్ల పైన వాహనాలు నడిపేవారు వాహన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు. బుధవారం జాతీయ రహదారి భద్రత మాసో త్సవల సందర్భంగా కలెక్టరేట్ నుండి సి క్యాంపు సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ రోడ్ల పైన వాహనాలు నడిపేవారు వాహన చట్టాలపై ఖచ్చితముగా అవగాహన కలిగి ఉండాలని అన్నా రు. రోడ్ల పైన వాహన ప్రమాదాలను నివారించుట కొరకే రాష్ట్ర ప్రభుత్వం జనవరి 20వ తారీకు నుండి ఫిబ్రవరి 19 వ తారీకు వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలను నిర్వహిస్తుం దన్నారు, ఇందులో భాగంగా ఈరోజు వాహన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు కలెక్టరేట్ నుండి సి క్యాంపు వరకు అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్లపై వాహనాలు నడిపే వారిలో ఎక్కువ శాతం యువతకే ఫైన్ లు పడుతు న్నాయి అని అన్నారు. డ్రైవింగ్ పై మక్కువ ఉండవచ్చును కాని డ్రైవింగ్ చేసేటప్పుడు ఖచ్చితంగా వాహన చట్టాలను పాటించాలన్నారు. యువత 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే డ్రైవింగ్ లైసెన్స్ పొందవలసి ఉంటుంది. కొంత మంది యువత 18 సంవత్సరములు నిండకముందే బైకులో రోడ్ల పైన విన్యాసాలు చేస్తూ వారు ఇబ్బంది పడ డమే కాకుండా ఇతరులకు కూడా ఇబ్బందులు కలిగిస్తు న్నారు. అలా చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. రోడ్ల పైన వాహ నాలను నడుపుతూ సెల్ఫోన్ మాట్లాడకూడదని, ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ వేసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరా దని, ఇలా చేయడం వల్ల అనర్థాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉందన్నారు. కావున యువత వాహన చట్టాల నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని వాహన చట్టాలను గురించి ఇతరులకు కూడా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ర్యాలీని నిర్వహించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. డిటిసి శ్రీధర్ మాట్లాడుతూ ముందుగా మాసోత్సవాల షెడ్యూల్ ను వివరించారు. వాహన చట్టాలపై అవగాహన లేకపోవ డం వల్ల ఎంతోమంది కుటుంబ యజమానులు, యువ కులు అర్ధాంతరంగా మరణిస్తుండటం వల్ల ఆయా కుటుం బాలు రోడ్డున పడటమే కాకుండా, వారికి తీరని శోకాన్ని మిగిలిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ప్రతీఏటా రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహించి, అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని అన్నారు కలెక్టరేట్ నుండి బయలుదేరిన ర్యాలీ సి క్యాంపులో మానవహారంగా ఏర్పడి ర్యాలీలో పాల్గొన్న వారిచే వాహన చట్టాలపై ర్యాలీలో పాల్గొన్న వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్టీవో రమేష్, ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ,డ్రైవింగ్ స్కూల్స్, ఆటో రిక్షా,టాక్సీ, ప్రైవేటు బస్సుల, లారీల డ్రైవర్లు, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి





- టీడీపీ నేత నరవ

**పెద్దకడబూరు, జనవరి 31 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలో వాటర్ మిలన్ సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గ్రామ శివారుల్లోని రైతులు శ్రీనివాసులు, క్రాంతికుమార్ కు చెందిన వాటర్ మిలన్ పొలాలను టీడీపీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీయు 2000 రకం విత్తనాలను ఎమ్మిగనూరులోని శ్రీ గణేష్ హై బ్రిడ్ సీడ్స్ ట్రేడర్స్ లో కొనుగోలు చేసి సాగు చేశారని గుర్తు చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు పంటను కంటికి రెప్పలా కాపాడు కొంటూ అందుకు సంబంధించిన రసాయనిక మందులను పిచికారి చేశారన్నారు. అయితే ఎన్ని మందులు పిచికారి చేసినా ఏ మాత్రం ఫలితం లేకపోగా పంట పూర్తిగా దెబ్బతిని ఎండిపోయిందన్నారు. తక్షణమే గణేష్ ట్రేడర్స్ వారు చొరవ తీసుకొని కంపెనీతో మాట్లాడి రైతులకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఉద్యానవన శాఖ అధికారులు కూడా విచారణ చేసి నష్టపరిహారం కోసం ప్రతిపాదనలు పంపాలని డిమాండ్ చేశారు. ఒక హెక్టార్ లో వాటర్ మిలన్ సాగు చేసి రూ. 1.50 లక్షలు పెట్టుబడి పెట్టానని, విత్తన లోపంతో అపారంగా నష్టపోయానని రైతు దాసరి శ్రీనివాసులు వాపోయారు. అలాగే రైతు క్రాంతికుమార్ మాట్లాడుతూ ఒక ఎకరంలో వాటర్ మిలన్ బీయు 2000 రకం విత్తనాలను సాగు చేసి దాదాపు 70 వేల రూపాయలు పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. వాటర్ మిలన్ పంట పండక పోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక పోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయామని తమకు ఆత్మహత్యలే శరణ్యమని విలేకరుల ముందు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే తమకు నష్టపరిహారం అందేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మీ సేవ ఆంజనేయులు, చిన్నకడబూరు నరసన్న, హనుమంతు, జయపాల్, నరశింహులు, బాబు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరుగుతోంది

- కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్

**కర్నూలు, జనవరి 31(శ్రీచక్ర) :**

ప్రజల్లో రోజురోజుకూ తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరుగుతోందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని మౌర్య ఇన్‌లో టి.జి భరత్ సమక్షంలో 22వ వార్డు అరోరా నగర్, బి.క్యాంపుకు చెందిన మహిళలు టిడిపికి మద్దతు ఇస్తూ పార్టీలో చేరారు. టి.జి భరత్ ప్రతి ఒక్కరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపేందుకు మహిళలు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఐదేళ్లలో ప్రజల ఆదాయం ఏమాత్రం పెరగలేదని.. అయితే అన్ని ఖర్చులు పెరిగిపోయాయని చెప్పారు. ఈ విషయాలన్నీ ప్రజలు అర్థంచేసుకుంటున్నారని తెలిపారు. వచ్చేది తెలుగుదేశం, జనసేన ప్రభుత్వమే అన్నారు. ఇక తాము అధికారంలో లేకపోయినప్పటికీ ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. ఇది గుర్తించి మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి ఫలాలు పంచే వారికి ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని చెప్పారు. ఇతరులతో తమకు ఎప్పటికీ పోలిక ఉండదని టి.జి భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి శ్రీధర్, బూత్ ఇంచార్జీలు చంద్రశేఖర్,



సూర్యప్రకాశ్, దీపిక, ఈశ్వర్, వంశీ, విష్ణు, షణ్ముక క్రిష్ణ, చైతన్య గీత, వనిత, గోపాల క్రిష్ణ, రంగనాథ్, సాయి, మహిళా నాయకురాళ్లు పుష్పావతి, మున్వార్, నాగలక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ ఎస్పికి సన్మానం

- కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్



**కర్నూలు, జనవరి 31(శ్రీచక్ర) :**

సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ అన్నారు. ఈ సంధర్భంగా బుధవారం పదవి వీరమణ పొందిన కర్నూలు స్పెషల్ బ్రాంచ్ ఎస్పైగా పని చేస్తున్న ఎల్. రఘురామయ్యని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. పోలీసుశాఖకు వారు అందించిన సేవలను జిల్లా ఎస్పీ కొనియాడారు. కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చన్నారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈయన ప్యాపిలి మండలం, జలదుర్గం గ్రామం. ఈయన 1987లో కానిస్టేబుల్ హెూదాలో పోలీసు శాఖలో చేరి 2020 అక్టోబర్ లో ఎస్పైగా పదోన్నతి పొందారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు నాగరాజ్ యాదవ్, శ్రీనివాస రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, కార్యనిర్వహక సభ్యుడు ఖాజా బంద, పోలీసు హౌసింగ్ సోసైటి అధ్యక్షులు రఘురాముడు పాల్గొన్నారు.

# పోలీసు డైరీ-2024ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్



**కర్నూలు, జనవరి 31(శ్రీచక్ర):**

బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ పోలీసు డైరీ-2024ను ఆవిష్కరించారు. పోలీసులకు సంబంధించి సమగ్ర సమాచారం కలిగి ఉన్న ఈ పోలీసు డైరీ రోజువారీ దైనందిన కార్యకలాపాలలో పోలీసు సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోలీసు డైరీ - 2024 తయారీకి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేశారు. జిల్లా పోలీసుల సంక్షేమానికి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామని, అన్ని చర్యలు తీసుకుంటామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసు డైరీలో ఉన్న సమాచారం మేరకు తమ నియమావళిని తెలుసుకుని సిబ్బంది అందరూ సక్రమముగా విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాకు, పోలీసు శాఖకు మంచి పేరు తేవాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు నాగరాజ్ యాదవ్, శ్రీనివాస రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, కార్యనిర్వహక సభ్యుడు ఖాజా బంద, పోలీసు హౌసింగ్ సోసైటి అధ్యక్షులు రఘురాముడు పాల్గొన్నారు.

# ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ నమ్మకంగా పనిచేయాలి

- కర్నూలు టీడీపీ ఇన్‌చార్జ్ టీజీ భరత్




**కర్నూలు, జనవరి 31(శ్రీచక్ర) :**

కొత్తగా ఉద్యోగంలో చేరే ప్రతి ఒక్కరూ ఆ కంపెనీకి నమ్మకంగా పని చేయాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని మౌర్య ఇన్‌లో నూతనంగా ఉద్యోగాలు పొందిన యువతీ, యువకులు ఆయన చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ లెటర్స్ అందజేశారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన తన ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళా ద్వారా దాదాపు 400 మంది ఉద్యోగాలకు ఎంపికవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఒక్కరికి ఉద్యోగం వచ్చినా ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందన్నారు. ప్రతి ఒక్క రూ కష్టపడి పనిచేసి ఒక గుర్తింపు సంపాదించుకోవాలని సూచించారు. వేతనం తక్కువ, ఎక్కువ అనే తేడా లేకుండా పనిచేయాలని.. అనుభవం ఆధారంగా వేతనాలు పెరుగుతాయన్నారు. మంచి నాయకుడు, మంచి ప్రభుత్వం ఉంటే యువత భవిష్యత్తు బాగుంటుందన్నారు. తాను గెలిచిన తర్వాత కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని చెప్పారు. టిడిపి, జనసేన ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, జనార్ధన్, ఈశ్వర్, మంజునాథ్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులబకాయిల కోసం పోరు తీవ్రతరం

- రిలే దీక్షలలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా హెచ్చరిక

**కడప సిటీ, జనవరి 31 (శ్రీచక్ర) :**

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల కోసం పోరు తీవ్రతరం చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా హెచ్చరించారు. బుధవారం ఉదయం కడపలోని జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రిలే దీక్షలను ప్రారంభించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసుల రెడ్డి దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఈ ఐదేళ్ల కాలంలో ఉద్యోగులకు చేసిందేమీ లేదన్నారు. టీవీ ఉద్యోగుల పక్షపాతిగా ఉంటామన్న ఈ ప్రభుత్వం ఉద్యోగులను వేధించడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నదని ఆరోపించారు. మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వేతనాల్లో కోత విధించి చరిత్రకెక్కిందన్నారు. అధికారంలోకొచ్చిన వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పి, సిపిఎస్ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుండా దుర్మార్గపూరితమైన జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాడని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించుకున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్ములను ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం తమ అవసరాలకు మళ్లించుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఉద్యోగుల సొమ్మును వాడుకునే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారని వారు నిలదీశారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్ము పట్ల దోపిడీదారులకంటే హీనంగా ఈ ప్రభుత్వం వ్యవహరించిందని వారు దుయ్యబట్టారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, గృహ నిర్మాణాల ఖర్చులకోసం ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ రుణాల కోసం దరఖాస్తు చేస్తే సంవత్సరాల తరబడి చెల్లింపులు లేవన్నారు. వీటితోపాటు పిఆర్సీ, డిఏ, సరెండర్ లీవ్, మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలను సైతం ఈ ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. 20వేల కోట్ల రూపాయల పైబడి బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి





ఉందన్నారు. గతంలో ఎప్పుడూ ఈ పరిస్థితి లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థిక బకాయిల కోసం పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వం "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరిస్తున్నదన్నారు. బకాయిల కోసం ఉద్యమించిన యుటిఎఫ్ నాయకులను అరెస్టులు చేయించడం, నిర్బంధించడం, కేసులు పెట్టడం లాంటి చర్యలకు ఈ ప్రభుత్వం పాల్పడుతున్నదని విమర్శించారు. గత సంవత్సరం జూలై మాసం నుండి 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉండగా, కేవలం కమిటీని నియమించి చేతులు దులుపుకుందే తప్ప, విధి విధానాలు రూపొందించి అమలు చేసిన పాపాన పోలేదన్నారు. 12వ పిఆర్సీ అమలకు వెంటనే చర్యలు తీసుకోవాలని అంతవరకు 30% మధ్యంతర భృతిని చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను పూర్తిగా చెల్లించే వరకు తమ పోరాటం ఆగదని, జనవరి 31వ తేదీ నుండి ఫిబ్రవరి మూడో తేదీ వరకు రిలే దీక్షలను కొనసాగిస్తామని, ప్రభుత్వం దిగిరాకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఉద్యోగుల బకాయిలను చెల్లించకపోతే రాష్ట్ర ప్రభుత్వం తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. దీక్షలలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు కె.చెన్నయ్య, డి.వి.రవీంద్రుడు, ఎస్.ఎజాజ్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరీ, నాయకులు ఎం.ఎ.వి.రమణయ్య, కె.గంగన్న ఎన్.జహంగీర్ భాష, ఎం.రామకృష్ణ, శివరామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సునీల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్, రాష్ట్ర నాయకులు సగిలి రాజేంద్రప్రసాద్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి.ఎం.ఓబులేసు లు దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలకు మద్దతు తెలియజేశారు.

# టీడీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 31 (శ్రీచక్ర) :**

వచ్చేది పేదల కోసం పనిచేసే ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 58వరోజు ప్రొద్దుటూరు మండల పరిధిలోని సోములవారిపల్లె పంచాయితీ పెన్నా నగర్ (6వరోజు) నందు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ధోబీఖానవాళ్లు నివసించే ప్రాంతాల్లో రోడ్లే లేవని, వచ్చేది పేదలకు పనిచేసే ప్రభుత్వం అని, వచ్చే ప్రభుత్వంలో స్వయంగా తానే వచ్చి మీసమస్యలను తెలుసుకొని అన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిఫెస్టోను ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ సాంబశివుడు స్థానిక నాయకులు మాజీ ఎంపిటిసి షామిర్ గఫార్ బేపారి గౌస్ బాషా ఆరిఫ్ షరీఫ్ ఆటోబాషా ఖాసీం బత్తల భైరవుడు ఆరీఫ్ ఇనయతుల్లా మదురుమున్నా ఆలీ ఖాదర్బాషా అబ్దుల్ రెహ్మాన్ సుబ్బారాయుడు నిజాం మాహాబుబ్ షరీఫ్ పల్లేటి రాముడు గంగాధర్ విజయ్ వికటర్ నాగేశ్వరరావు రామచంద్రారెడ్డి హుస్సేనాబాషా మహబూబ్ బాషా షాహిల్ బాబు ఖాదరవల్లి కళ్యాణ్ బాలయ్య శేఖర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు పాములేటి నరసింహులు, టప్పా మహబూబ్ బాషా, రాజుపాలెం మాజీ మండల అధ్యక్షుడు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి బోనం గురివిరెడ్డి మార్తల గురివిరెడ్డి గోపవరం లక్ష్మణ్ శెట్టిపల్లె భాస్కర్ బద్వేలి రవీంద్రారెడ్డి సాంబశివుడు జక్కా సింగారయ్య చీమల రాజశేఖరరెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు నక్కలదిన్నె సుబ్బారెడ్డి బిబాబు వివేకానందకాలని శివ శెట్టిపల్లె భాసకర్రెడ్డి, వంగల నారాయణరెడ్డి రాజుపాలెం శివారెడ్డి దస్తగిరి రిటైర్డ్ లెక్చరర్ చౌటపల్లె రమణారెడ్డి చౌటపల్లె కన్నయ్య జిసిపుల్లయ్య నారాయణ సత్యనారాయణ ప్రతాపరెడ్డి భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ వద్దిరెడ్డి రామామునిరెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి వెంకటయ్య కేశేపల్లి నాగరాజు గూడామల్లి ఈశ్వరరెడ్డి కేశేపల్లి నాగరాజు, మద్దిలేటి రాజుపాలెం సంజీవరెడ్డి ఈశ్వరరెడ్డి నగర్ రామచంద్రారెడ్డి హనుమంతరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ చౌటపల్లె కన్నయ్య నారే ప్రతాప్ వెంకటసుబ్బయ్య నంగనూరుపల్లె రామకృష్ణ వీరుడు వెంకటస్వామి రాచమళ్ళ శ్రీనివాసులు చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి ద్వారకచర్ల రాఘవరెడ్డి భోగాల గంగిరెడ్డి గండ్లూరు రమణ గూడామల్లి రిటైర్డ్ డిఇ శివారెడ్డి మార్తల గురివిరెడ్డి నంద్యాల ముకుందరెడ్డి చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య నక్కలదిన్నె సుబ్బారెడ్డి వద్దిఓబుళేసు దోడియం వెంకటసుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి వెంకటస్వామి బిబాబు చౌటపల్లె రమణారెడ్డి ఈశ్వరరెడ్డి నక్కలదిన్నె దానియేలు మైనార్టీ నాయకులు గఫార్ సొద్దలదిన్నె దస్తగిరి అబ్దుల్ రసూల్, మదార్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్సీ పోస్టుల సంఖ్య పెంచాలి, మెగా డిఎస్సీ విడుదల చేయాలి

**కడప సిటీ, జనవరి 31 (శ్రీచక్ర) :**

పాత బస్టాండు డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎం. ఓబులేసు మాట్లాడుతూ డీఎస్సీ ప్రతిపాదనని మంత్రి మండలి ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. అయితే గత నాలుగు సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ కోసం డివైఎఫ్ఎ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించి ,చివరకు మంత్రి బొత్స సత్యనారాయణ ఇళ్లు ముట్టడి, ఛలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి చేసిందని ఈ సందర్భంగానే వందలాది మంది పై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది తప్ప మెగా డీఎస్సీ ప్రకటించలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్య ఇందులో చేర్చి పోస్టులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్లు అప్రెంటిష్ విధానాన్ని తీసుకురావడం ఎమిటి అని ప్రశ్నించారు .ఇది ఎప్పుడో రద్దు చేశారని తిరిగి అప్రెంటిస్ విధానాన్ని తీసుకోరావడం సరికాదన్నారు. 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే 6100 పోస్టులు భర్తీ అనడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి 10 లక్షల మంది



అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీని ప్రకటించాలని ఇది దగా డీఎస్సీ అని విమర్శించారు. మెగా డీఎస్సీ కోసం ఆందోళనలు కొనసాగుతాయని తెలిపారు. డివైఎఫ్ఎ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరు అదే స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర్ ఉపాధ్యక్షులు విజయ్ నాయకుల ఉదయ్ పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగల అరెస్ట్ - 5 మోటార్ సైకిళ్ళు స్వాధీనం



**కర్నూలు, జనవరి 31(శ్రీచక్ర):**

కర్నూల్ నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ సి.ఐ పి. శంకరయ్య, యస్.ఐ. పి.మోహన్ కిషోర్ రెడ్డి సిబ్బందితో కలసి కర్నూల్ లోని సంతోష్ నగర్ ఆర్చ్ దగ్గర ఈ నెల30వ తేదిన సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. హైదరాబాద్ వైపు నుండి ఇద్దరు వాహనాల దొంగలు పిల్లి బద్రి ఏ మహేష్, వయస్సు 27 సం.లు తండ్రి పేరు పిల్లి సత్యమయ్య, శంకరాపురం, ప్రొద్దుటూరు మండలం, కావలి నరసింహులు 22 సం,లు తండ్రి పేరు లేట్ కావాలి సాలయ్య, లక్ష్మీదేవునిపల్లి గ్రామం, కొందుర్లు మండలం, రంగా రెడ్డి జిల్లా వారు మోటార్ సైకిల్ లను వేసుకొని వస్తు వుండి పోలీస్ లను చూసి పరిపోవుతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారి నుండి 5 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడమైనది. ఇందులో 4 మోటార్ సైకిల్ లు కర్నూల్ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాగా, ఒక మోటార్ సైకిల్ కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ పరిదిలోనిది. ఈ 5 మోటార్ సైకిల్ ల మొత్తం రూ.5,07,000/- విలువ ఉంటుంది. నిందితులను కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ కు ఆదేశించినట్లు సిఐ తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసిన ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి

**కడప సిటీ, జనవరి 31 (శ్రీచక్ర) :**

ఏపీ సి సి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టం, 2014లో విభజిత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం బాగు, భవిత కోసం, నాటి కాంగ్రెస్ సర్కారు పొందుపరిచిన వాగ్దానాలను అమలుపరిచాలి. రాష్ట్రాన్ని ఆదుకునే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. అసంపూర్ణ వాగ్దానాలను రేపటి పార్లమెంటు బడ్జెట్ సెషన్లోని రాష్ట్రపతి ఉపన్యాసంలో పొందుపర్చాలి. వాటిపై ఎన్నికల ముందే చర్యలు తీసుకోవాలి. నాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఒక చారిత్రిక అవసరంగా గుర్తించిన కాంగ్రెస్ పార్టీ. అటు ఆంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణం కోసం కూడా ఎన్నో వాగ్దానాలను చట్టంలో పొందుపరిచింది. కానీ పది సంవత్సరాల తర్వాత ప్రజలను తీవ్ర నైరాశ్యంలోకి తోసేస్తూ, అటు కేంద్రం, ఇటు రాష్ట్ర సర్కారులు వాగ్దానాల అమలుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. స్పెషల్ స్టేటస్, పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఈ రెండు అత్యంత ప్రముఖమైన వాగ్దానాలు. సాక్షాతూ పార్లమెంటు సాక్షిగా నాటి ప్రధాని ఇచ్చిన హామీని తదుపరి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. దీనివలన ఆంధ్ర ప్రదేశ్ కు అన్నిరంగాల్లో తీవ్ర నష్టం కలిగింది. అలాగే పోలవరానికి జాతీయ హోదా రాష్ట్ర బాగుకోసం ఎంతో అవసరం. దీన్ని అటకెక్కించారు. దుగరాజపట్నం పోర్ట్ రాలేదు, వైఎస్ఆర్ కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ అమలు కాలేదు, విశాఖలో ప్రత్యేక రైల్వే జోన్ ఇంకా ఆచరణలోకి రాలేదు, కలహండి-బలంగీర్, బుందేల్ఖండ్ తరహాలో రాయలసీమ మరియు ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాల్సి ఉంది. వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మించాల్సి ఉంది. కొత్త రాజధాని నిర్మాణం కు సపోర్ట్ చేయాల్సి ఉంది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై కేంద్రం పునరాలోచించుకోవాలి అని పైన పొందుపరిచిన అమీన్లన్నిటిని ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ఉపన్యాసంలో పొందుపరిచాలి అని లేఖ రాశారు.

## కడప పార్లమెంట్ సీటు కోసం గుండ్లకుంట శ్రీరాములు దరఖాస్తు దాఖలు



**కడప సిటీ, జనవరి 31 (శ్రీచక్ర) :**

కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు గుండ్లకుంట శ్రీరాములు కడప పార్లమెంట్ స్థానానికి వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిత్వం కోసం అధికారికంగా దరఖాస్తు దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏపీసీసీరాష్ట్ర ప్రధాన కార్యాలయంలో బుధవారం దరఖాస్తు సమర్పించారు. పోటీ చేసే అభ్యర్థిపై తుది నిర్ణయం స్క్రీనింగ్ కమిటీ నిర్ణయిస్తుంది అన్నారు. అనుభవజ్ఞులైన మరియు పరిజ్ఞానం ఉన్న వ్యక్తులతో కూడిన స్క్రీనింగ్ కమిటీ రాబోయే ఎన్నికల కోసం కడప పార్లమెంటు స్థానంలో పార్టీ తరపున ప్రాతినిధ్యం వహించడానికి అత్యంత అనుకూలమైన అభ్యర్థిని ఎంపిక చేయడానికి దరఖాస్తులను క్షుణ్ణంగా విశ్లేషిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.సి.సి. మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసి రెడ్డి, ఎ.పి.సి.సి ప్రధాన కార్యదర్శి ఎస్. అబ్దుల్ సత్తార్, ఎ.పి.సి.సి ప్రతినిధి పొట్టిపాటి చంద్ర శేఖర్ రెడ్డి, ఎన్.డి.విజయజ్యోతి, సుబ్బారెడ్డి మరియు ఇతర ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుండి ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు.

# తనపై బురదల్లే ప్రయత్నం చేయడమే పనిగా పెట్టుకున్న టిడిపి నాయకులు : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 31 (శ్రీచక్ర) :**

తనపై బురదల ప్రయత్నమే పనిగా పెట్టుకున్న ప్రొద్దుటూరు టిడిపి నాయకులు అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ చాంబర్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలోని పురపాలక కౌన్సిల్ సమావేశ భవనంలో సాధారణ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ ఛైర్మన్ అధ్యక్షతన జరిగిందని, అందులో కొన్ని అంశాలు ఆమోదించడం జరిగిందని వివరించారు. కార్పోరేట్ సంస్థలు పట్టణంలోకి ప్రవేశించే సమయంలో ప్రజాభిష్టాన్ని గౌరవిస్తూ, స్థానిక వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా వ్యవహరించాల్సిన అవసరం ప్రజా ప్రతినిధిగా తనపై వుందన్నారు. టిడిపి ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డిని ప్రతిదానికి విమర్శ చేయటం సబబు కాదన్నారు. ట్రేడ్ లైసెన్స్ మంజూరు విషయంలో మున్సిపల్ కౌన్సిల్ కు కానీ, ఛైర్మన్ కు కానీ, తనకు కానీ ఎటువంటి ప్రమేయం వుండదని, ప్రొద్దుటూరు లో ఎవరైనా వ్యాపారం ఏర్పాటు చేసుకోవాలంటే ట్రేడ్ లైసెన్స్ కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకుంటారని, అన్ని అంశాలు సబబుగా వుంటే ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేస్తారని, ట్రేడ్ లైసెన్స్ ఇవ్వకుంటే కోర్టుకు వెళ్ళే అవకాశం ఉందని వివరించారు. ప్రొద్దుటూరు లో ప్రవీణ్ రెడ్డి బార్ కూడా ట్రేడ్ లైసెన్స్ ఇచ్చారని గుర్తు చేశారు. సీఎంఆర్ బిల్డింగ్ కట్టింది బుశెట్టి వారి స్థలంలో అని, రూల్స్ ప్రకారం



ఢీవియేషన్ లేకుండా కట్టారని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారని, నాడు అక్కడ సీఎంఆర్ షాపింగ్ మాల్ ఏర్పాటు చేస్తారని, తనకు గాని, మున్సిపాలిటీకి గానీ తెలియదని వివరించారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా తాము ప్రవర్తించమని స్పష్టం చేశారు. కేవలం ప్రారంభానికి ముందు రోజే అక్కడ సీఎంఆర్ షాపింగ్ మాల్ ఏర్పాటు చేసినట్లు, ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానించిన సమయంలోనే తెలిసిందని, స్థానిక వ్యాపారుల కోరిక మేరకు తాను ఆ ప్రారంభోత్సవానికి వెళ్లలేదని తెలిపారు. చిన్న చిన్న పట్టణాల్లో కాకుండా పెద్ద పట్టణాల్లో మాత్రమే కార్పోరెట్ సంస్థలను అనుమతించే నిర్ణయం తీసుకోవాలని మునిసిపల్ కౌన్సిల్ ఒక ప్రతిపాదన చేశామని వివరించారు. ప్రతిపక్షాలు ప్రొద్దుటూరు అభివృద్ధికి సలహాలిస్తే స్వాగతిస్తామన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి వారు అబద్ధాలను నమ్ముకున్నారని విమర్శించారు. తాను సంపాదించే ప్రతి రూపాయి లో ప్రజలకు వాటా వుందని, ప్రవీణ్ తనకన్నా 10 రెట్లు ఆస్తిపరుడని తెలిపారు.

# వైఎస్ఆర్ ఆసరా మహిళలకు చేయూత

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి





**ప్రొద్దుటూరు, జనవరి 31 (శ్రీచక్ర) :**

వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు భరోసా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని సూపర్ బజార్ రోడ్డు సమీపంలోని రిషి అపార్ట్మెంట్ వద్ద 1, 35, 36, 37, 38, 39, 40, 41 వార్డులకు సంబంధించి, సాయంత్రం ఎంపిడివో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వారి ముఖాలలో సంతోషం చూడడమే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి లక్ష్యమని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఇచ్చిన ప్రతి హామీ తోపాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ వేల వైఎస్ జగన్మోహన్రెడ్డి దేశంలోనే ఉత్తమ సీఎంగా నిలిచారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం మహిళలను మోసగించి నేడు అధికారంలోకి వచ్చేందుకు కల్లబొ ల్లి మాటలు చెబుతూ మభ్యపెట్టాలని చూస్తున్నారని, వారి మోసపూరిత హామీలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్టీసిఏ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, 1 వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, 35 వార్డు కౌన్సిలర్ పిట్ట బాలాజీ, 39 వార్డు కౌన్సిలర్ అనిల్ , 40 వార్డ్ కౌన్సిలర్ రావులకొల్లు అరుణ, 41 వార్డు కౌన్సిలర్ గంజికుంట రామాంజనమ్మ, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, మెప్మా పీడీ కెజీయా, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాల్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చౌటపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే రాచమల్లు భూమి పూజ




**ప్రొద్దుటూరు, జనవరి 31 (శ్రీచక్ర) :**

నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక జమ్మలమడుగు రోడ్డు వైయస్సార్ సర్కిల్ వద్ద నుండి చౌటపల్లెకు పోవడానికి సీ.సీ రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి పంచాయతీ సర్పంచ్ మార్తాల చంద్రఓబుల రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ బీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ప్రొద్దుటూరు పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, దొరసానిపల్లె పంచాయతీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి, మరికొందరు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# కుళ్ళిన కోడి వ్యర్థాలను చేపల చెరువులో వేస్తే కఠిన చర్యలు తప్పవు



**కిర్లంపూడి, జనవరి 31 (శ్రీచక్ర) :**

చేపల చెరువులో కోడి వ్యర్ధాలు వేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై మండల స్థాయి మత్స్యకార తరపున కమిటీ ఏర్పరచుకుని చేపల చెరువులను తనిఖీ చేసి నోటీసులు జారీ చేశారు.బుధవారం కిర్లంపూడి మండల పలు గ్రామాల్లో జరిగిన ఆకస్మిక తనిఖీలలో రామచంద్రపురం గ్రామం వద్ద %ూా31ుజు%6231 వాహనములో డ్రమ్ముల్లో కుళ్ళిన కోడి వ్యర్థాలతో పట్టుకున్నారు.ఆ వాహనాన్ని అదుపులోకి తీసుకుని ఏలేశ్వరం మత్యశాఖ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు మేరకు కోడి వ్యర్థాలను పూడ్చి వాహనాన్ని సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ బి. రాజేంద్ర రావు,కె. సురేష్,ఎం.మౌనిక,కిర్లంపూడి ఎస్సై ఎస్సై షేక్ జబీర్,మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం ' పై న్యాయ విజ్ఞాన సదస్సు



**భీమవరం, జనవరి 31 (శ్రీచక్ర) :**

మండల న్యాయ సేవాధికారా సంస్థ, మూడవ అదనపు జిల్లా జడ్జి భీమవరం ఆదేశాల మేరకు బుధవారం భీమవరం లో తాడేరు రోడ్డులో ఉన్న ఇందిరమ్మ కాలనీ నందు ఉన్న జీఎంసీ బాలయోగి మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందు 'అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం ' పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ పులిదిండి అంబేద్కర్, స్కూల్ హెడ్మాస్టర్ పి. రంగనాథ్, విద్య కమిటీ చైర్మన్. మహేశ్వరి మావుళ్లు, స్కూల్ సిఆర్పి నాగలక్ష్మి, సచివాలయం మహిళా పోలీస్ పిషోన్ రాణి, పారా లీగల్ వాలంటీర్ కమల్ రాజ్ పాల్గొనడం జరిగింది. ప్యానల్ లాయర్ అంబేద్కర్ మాట్లాడుతూ అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం జనవరి 31వ తారీఖున జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుందన్నారు. వీధి బాలల దినోత్సవం యొక్క ప్రాథమిక లక్ష్యం యువతకు అత్యవసర సహాయం, ఆహారం ,దుస్తులు ,నివాసం మరియు విద్య కోసం పని చేయటం అని వివరించటం జరిగింది. తమ పిల్లలు అందరూ చదువుకోవాలని లక్ష్యంతో పతి తల్లిదండ్రులు పనిచేయాలని అలాగే చదువుకునే వారి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది కాబట్టి వాటిని వినియోగించుకోవాలని కోరుటం జరిగింది. అలాగే పిల్లలు విషయంలో ఎవరికైనా అనుమానం కలిగితే న్యాయ మండల న్యాయ సేవాధికార కమిటీ భీమవరం వారిని సంప్రదించవచ్చు లేదా చైల్డ్ కేర్ టోల్ ఫ్రీ నంబర్1098 కి గాని ఫోన్ చేయవచ్చునని తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ అస్తవ్యస్తం

**ప్రొద్దుటూరు, జనవరి 31 (శ్రీచక్ర) :**



వైసీపీ హయాంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యమైందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ భారతదేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైనదని గుర్తు చేశారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి ముడిపడి వుందని, అటువంటి పంచాయితీ లు జగన్ ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు వచ్చే కేంద్ర నిధులను జగన్ మోహన్ రెడ్డి దారి మళ్లించారని, నవరత్నాలు తప్పా అభివృద్ధి జగన్ కు అవసరం లేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందని, గ్రామాలలో సర్పంచ్లు, ఎంపిటిసి లకు, జడ్పిటిసిలు లకు విలువ లేక ఉత్సవ విగ్రహాలలా నిలిచిపోయారన్నారు. సచివాలయ వ్యవస్థ పెట్టిన ముఖ్యమంత్రి జగన్ పంచాయతీ రాజ్ శాఖ కు పని లేకుండా చేశాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెంకట కొండయ్య, వెంకట్రామిరెడ్డి, అమీర్ బాషా, వద్ది బాలుడు, నాయకులు వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమం ప్రారంభించిన ఉమ్మిడి వెంకటరావు



**ప్రత్తిపాడు, జనవరి 31 (శ్రీచక్ర) :**

ఆంధ్రపదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వైయస్ షర్మిల,కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లంరాజు ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ గ్రామ పరిధిలో పెట్రోల్ బంక్ డీలర్ తాళ్లూరి గొల్లాజిరావు,శ్రీ సూర్య విద్య సంస్థల చైర్మన్ సత్యనారాయణని మరియు ఏలేశ్వరం వర్తక సంఘం నాయకులు ఊర వెంకటేశ్వం రావుని మరియు ఇతర కుటుంబ సభ్యులను కలుసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని దేశానికి ప్రధాని మంత్రిని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ మోయెటి సూర్యప్రకాశరావు, ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పోతాబత్తుల పెదబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని మోసం చేసిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- ఈ నెల 7, 8, 9వ తేదీల్లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ప్రత్యేక హోదాపై నిరాహార దీక్షలు
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు




**భీమవరం, జనవరి 31 (శ్రీచక్ర) :**

రాష్ట్ర విభజన సందర్భంలో పార్లమెంటు సాక్షిగా ఏపీకి ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు కోరుతూ ఈ నెల 7, 8, 9వ తేదీల్లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగనున్న నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సిపిఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి సమావేశం జరిగింది.సమావేశానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సీహెచ్.రంగారావు అధ్యక్షత వహించారు. సమావేశంలో ముప్పాళ్ళ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని మోసం చేసిన మోడీని గద్దె దించే సమయం ఆసన్నమైందన్నారు.ఎన్నికల్లో అలవికాని హామీలిచ్చి మోసం చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆయన విరుచుకుపడ్డారు. రాముడ్ని అడ్డం పెట్టుకొని మూడోసారి గద్దె నెక్కడానికి బిజెపి పన్నుతున్న కుట్రలను ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అప్పట్లో అద్వానీ రథయాత్రలో వెనుక కమలం పెట్టుకుని ప్రజల మనోభాలను ప్రేరేపించారని, నేడు అయోధ్య రాముడిని ఎన్నికల్లో తాకట్టు పెట్టి ఓట్ల కుతంత్రం జరుపుతున్నారని, రాముడి శీలం, దైవత్వానికి కళంకం తెస్తున్నారని ముప్పాళ్ల బిజెపి పై మండిపడ్డారు. రాముని అక్షింతలను రామ భక్తుల పేరిట దేశమంతటా పంచి మూడోసారి గద్దె కోసం చూస్తున్నారని రాజ్యాంగానికి పెను ప్రమాదం పొంచి వుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పదేళ్ల క్రితం కాంగ్రెస్ వైఫల్యాలను, కుంభకోణాలను బూచీగా చూపి మోడీ గద్దెనెక్కారని, ఐదేళ్ళ క్రితం పుల్వామా, సర్జికల్ స్ట్రైక్, చైనాను బూచిగా చూపి అధికారం చేపట్టారని బిజెపిని ముప్పాళ్ల తూర్పార పట్టారు. జగన్ పాలనలో దళితులు, మైనారిటీలపై ఎన్నడూలేని దాడులు జరిగాయని, జగన్ ప్రజా కంటక పాలనకు చరమగీతం పాడాలని ముప్పాళ్ల విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి, వైసిపిని గద్దె దించడమే లక్ష్యంగా సిపిఐ పనిచేస్తుందని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజల్లోకి వెళతామని, వారి వైఫల్యాలను ఎండగడ్తామని ముప్పాళ్ల స్పష్టం చేశారు. సిరులు కురిపించే పచ్చని పశ్చిమగోదావరి జిల్లా నేడు అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని, వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లిందని, ఆక్వా రంగం కుదేలయ్యిందని దీనికి జగన్ సర్కారు బాద్యత వహించాలని ముప్పాళ్ల డిమాండ్ చేశారు. ఆక్వా రైతులకు విద్యుత్, సీడ్, ఫీడ్ తదితరాంశాల్లో రాయితీలిచ్చి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను జగన్ అమలు చేసి 40 లక్షల కుటుంబాలను ఆదుకోవాలని, సామాజిక పింఛన్లను మూడు వేలు ఏ మాత్రం చాలవని ఆరు వేలకు పెంచాలని, వికలాంగులకు ఏడు వేలివ్వాలని, అర్హులయిన భార్యా భర్తలు ఇద్దరికీ సామాజిక పింఛన్లను అందచేయాలని, అరవై ఏళ్లు దాటిన వృద్దులకు ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీని ఏర్పాటు చేయాలని, మద్యపానం నిషేధానికి తూట్లు పొడిచిన జగన్ సర్కారును గద్దె దించాల్సిందేనని ముప్పాళ్ల స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సిపిఐ నెక్కంటి సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, కళింగ లక్ష్మణరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు నామాన వెంకటేశ్వరరావు, సనపల శ్రీనివాస్, వైవీ ఆనంద్,కోన గొల్లయ్య, కర్రి సూరిబాబు, మండల నాగేశ్వరరావు, జయకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌కేఆర్‌లో జిఆర్ఈ పరీక్షా కేంద్రం!

**భీమవరం, జనవరి 31 (శ్రీచక్ర) :**




భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జి ఆర్ ఈ పరీక్ష కేంద్రం ఏర్పాటుకు ఈటిఎస్ ఇండియాతో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎం ఓ యు కుదుర్చుకుంది. బుధవారం హైదరాబాదులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ మేరకు ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ, ఈ టి ఎస్ ప్రతినిధులు లిజో ఓమిన్, కార్తీక్ శేఖరన్ లు ఎం ఓ యు పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో జిఆర్ఈ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు ఎంతో అనువుగా ఉంటుందన్నారు. ఈ ఒప్పందంలో ప్రధానంగా ఎకడమిక్ ఎక్సలెన్స్ అభివృద్ధి చేసేందుకు ఈ టి ఎస్ తో కలిసి తమ కళాశాల పనిచేయనున్నదని పేర్కొన్నారు. గతంలో జి ఆర్ ఈ పరీక్ష రాసేందుకు విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేదని అటువంటిది భీమవరం ప్రాంతంలోనే ఏర్పాటు చేయటం వలన గోదావరి జిల్లాలో విద్యార్థులకు ఇది ఎంతగానో అణువుగా ఉంటుందని పేర్కొన్నారు.. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ మాట్లాడుతూ ఈ టి ఎస్ ఒక గ్లోబల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను ప్రోత్సహించడంలో ఈ టి ఎస్ కృషి అనన్య సామాన్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్పొరేట్ వ్యవహారాల రిలేషన్స్ మేనేజర్ జి ఏ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రోత్సాహకాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- ఆడుదాం ఆంధ్ర జిల్లా జిల్లాస్థాయి పోటీల ప్రారంభం

**భీమవరం, జనవరి 31 (శ్రీచక్ర) :**










ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే క్రీడల్లో రాష్ట్ర ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా ఆడుదాం ఆంధ్ర పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక ఎస్.ఆర్.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర జిల్లా జిల్లాస్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామచంద్ర రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో చిన్న, చిన్న దేశాలైన చైనా, జపాన్ వంటివి బంగారు పతకాలు సాధిస్తున్నాయని, క్రీడల్లో ఆంధ్రా ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేసి ఆడుదాం ఆంధ్ర ద్వారా ప్రోత్సహించడం జరుగుచున్నదన్నారు. విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రోత్సాహకాన్ని అందించడమే లక్ష్యం అన్నారు. జిల్లాలో డిసెంబర్ 26, 2023 నుండి జనవరి 2 వరకు గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ స్థాయిలలో నిర్వహించిన పోటీలలో 5,350 టీములు పోటీ పడటం జరిగిందని, ఆయా టీమ్ లలో గెలుపొందిన జట్లను ఎంపిక చేసి జిల్లా పోటీలకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం క్రీడా మైదానాలు కనుమరుగవుతున్న దశలో క్రీడలకు పూర్వ వైభవం తేవాలని మన ప్రభుత్వం సంకల్పించిందన్నారు. క్రీడల వలన మానసిక ఆనందంతో పాటు హార్మోన్లు బ్యాలెన్స్ జరిగి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థానాలకు చేరుకోగలరన్నారు. జాతీయ క్రీడలలో ప్రాతినిధ్యం వహించడం ద్వారా పేరు ప్రఖ్యాతలను, మంచి ఉద్యోగాలను కూడా పొందవచ్చు అన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో బాగా ఆడి రాష్ట్రంలో జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా యువతలో మంచి క్రీడా స్ఫూర్తిని నింపాలనేదే లక్ష్యం అన్నారు. ఆనందం, ఆరోగ్యం క్రీడలతోనే సాధ్యమని కలెక్టర్ అన్నారు. క్రికెట్, బ్యాట్మెంటన్, వాలీబాల్, కోకో, కబాడీ ఐదు క్రీడాంశాలలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి పోటీలు ఫిబ్రవరి రెండో తేదీతో ముగుస్తాయన్నారు. ఏడు నియోజకవర్గాల్లో ఒక్కొక్క నియోజకవర్గం నుండి పురుషులు, స్త్రీలు కలిపి 114 మంది చొప్పున 70 టీములు జిల్లాస్థాయిలో పోటీపడినున్నట్లు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 535 సచివాలయాల పరిధిలో ఐదు క్రీడాంశాలకు సంబంధించి మహిళలు, పురుషులు పోటీపడి జిల్లా స్థాయికి అర్హత సాధించాయన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన 5 టీములు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పోటీ పడనున్న తెలిపారు. విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని, ఇటు వంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పోటీ తత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డియల్డివో ఏవి అప్పారావు, తహశీల్దారు వై రవికుమార్, పురపాలక సంఘ కమీషనరు యం శ్యామల, యస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కళాశాల డైరెక్టరు డా.యం జగపతిరాజు, డియన్ఆర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంటు గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు), ఏయంసి చైర్మన్ కోటిపల్లి బాబు, యంపిపి పేరిచర్ల విజయ నరసింహా రాజు, డియస్డివో యం రాజేష్, పిడి పిఇటి అసోసియేషన్ సెక్రటరీ యం డి కుదుష్, యస్ జియఫ్ సెక్రెటరీ పియస్ యన్ మల్లేశ్వరరావు, చీఫ్ కోచ్ డా.యం దుర్గారావు, నాయకులు తోట భోగయ్య, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది, యువతీ, యువకుల క్రీడాకారులు, క్రీడా అభిమానులు, పట్టణ ప్రజలు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వేణు మాటలు అర్ధ రహితం

- పేదలను ఆదుకనే పార్టీ మాది మోసం చేసే పార్టీ మీది
- కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు: శివకృష్ణ

**రామచంద్రపురం,జనవరి 31(శ్రీచక్ర) :**



మా అధినేత పవన్ కళ్యాణ్ కు పదవులు శాస్వతం కాదని రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యంగా పనిచేస్తున్నారని కాజులూరు మండల జనసేన పార్టీ యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ పేర్కొన్నారు. బుధవారం కాజులూరు మండలం శీల గ్రామంలో మంగళవారం మంత్రి వేణు మాట్లడిన మాటలపై స్పందించారు. ఈసందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ రాజమండ్రిలో విలేకరుల సమావేశంలో మంత్రి వేణు మాట్లడిన మాటలు అర్ధ రహిత మని పేదలను మోసం చేసేది మీపార్టీ యేనని పేదల తరపున నిలబడి ఆదుకునే పార్టీ జనసేన పార్టీ యేనని అన్నారు. పేదవాడు ప్రయాణించే ఆర్టిసి బస్సు చార్జీలు నాలుగు సార్లు పెంచారని అప్పుడు అనిపించలేదా ?పేదవాడ్ని మోసం చేస్తున్నామని మీకు, మీనాయకునికి అన్నారు. పేదవాడికి ఉచితంగా కరెంటు ఇస్తామని చెప్పి, ఇవ్వకపోగా 6 సార్లు కరెంట్ చార్జీలు పెంచి పేదవాడ్ని మోసం చేశారని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సోదరులకు ఇసుక అందుబాటులో లేకుండా వాళ్ళ పొట్ట కొట్టినప్పుడు అనిపించలేదా? మీరు పేదవాని మోసం చేస్తున్నామనిదుయ్యబట్టారు. జగనన్న ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని చెప్పి పట్టాలిచ్చి నేటికీ కూడా స్థలాలు చూపించలేదని చాలామంది పేదవాళ్ళను మోసం చేస్తున్నావని అనిపించట్లేదా అని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో పేదవానికి అయిదు రూపాయలకే కడుపునిండా అన్నం పెట్టే అన్న క్యాంటీన్ ద్వారా ఆ పథకాన్ని తీసినప్పుడు అనిపించలేదా? పేదవాడిని మోసం చేస్తున్నామని.. మన రాష్ట్రంలో కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుని చనిపోతే మీరు ఆ కుటుంబాల్ని ఆదుకోకపొగా మేమున్నావని భరోసా కూడా కల్పించలేక పోయిన మీ ప్రభుత్వం... అప్పుడు పేదవాడిని మోసం చేస్తున్నాం అని అనిపించలేదా ? మంత్రి వేణుని ఈసందర్భంగా ప్రశ్నించారు. చనిపోయిన కౌలు రైతు ప్రతి కుటుంబానికి నేను అండగా ఉన్నాను అని మా అధినేత పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చి ఆయన సొంత డబ్బులు ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగిందని అది కదా పేదవానికి అండగా ఉండే నాయకుని లక్షణమని అన్నారు. చిరంజీవి గురించి మాట్లాడతారు మీరు ఆయన పార్టీ పెట్టి విలీనం చేసారంటూ మాట్లాడం అర్థ రహితమని ఆయన సొంత డబ్బులతో రక్తదాన శిబిరాలు, నేత్రదాన శిబిరాలు, అవయవదాన శిబిరాలు పెట్టి ముందు చూపుతో ఎంతో మంది ప్రాణం పోసినటువంటి మహానుభావుడు, యుగపురుషుడని,అందుకే ఆయనకి మన భారతదేశంలో రెండవ అత్యున్నత అవార్డు అయిన పద్మ విభూషణ్ అవార్డు దక్కిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెల్లెలు, షర్మిల పార్టీ పెట్టి వీలీనం చేశారు కాంగ్రెస్ లో కనిపించట్లేదా? సొంత చెల్లి ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి లో అధ్యక్షురాలుగా ఉండి జగన్మోహన్ రెడ్డిని, రాజశేఖర్ రెడ్డి ఆశయాన్ని చంపేస్తున్నాడని పేదలను మోసం చేస్తున్నాడని వాళ్ళతల్లిని షర్మిలన్నీ మోసం చేసాడని, రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాడని సొంత చెల్లి చెబుతుంటే మీకు కనిపించట్లేదా?మంత్రి వేణు అన్నారు.మిమ్మల్ని రామచంద్రపురం నియోజవర్గ ప్రజలు ఎన్నుకుంటే ఎమ్మెల్యేగా గెలిసారని మీ పదవి కాలం ఇంకా నాలుగు నెలలు ఉండగానే రామచంద్రపురం నియోజవర్గని వదిలేసి నీ వ్యక్తిగత లబ్ధికోసం రాజమండ్రి రూరల్ కి వెళ్ళిపోయారని మీరు రామచంద్రపురం ప్రజలను మోసం చేసినట్టు కాదా? అని ప్రశ్నించారు. మీరు ,మీ ప్రభుత్వం పేదలను మోసం చేసే ప్రభుత్వమని ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని,అతి త్వరలోనే మీకు తగిన గుణపాఠం చెప్పడానికి రాష్ట్ర ప్రజలు రెడీగా ఉన్నారని అన్నారు. జనసేన, టిడిపి పార్టీల సంకీర్ణ ప్రభుత్వానికి రాజ్యాధికారం ఇవ్వబోతున్నారని, మీ పార్టీని బంగాళాఖాతంలో కలపడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఎవరినైనా విమర్శించే ముందు తామేమి చేసామో తెలుకుని మాట్లడితే బాగుంటాదని ఈసందర్భంగా శివకృష్ణ హితవుపలికారు.

# చలాన్ల గడువు ఫిబ్రవరి 15 వరకు పొడిగింపు

**హైదరాబాద్, జనవరి31(శ్రీచక్ర) :**

తెలంగాణలో ట్రాఫిక్ ఛలాన్ల రాయితీ గడువును మరోసారి పెంచారు. ఫిబ్రవరి)15వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత పొడిగింపు ఉండదని అధికార వర్గాలు వెల్లడించినా.. పొడిగింపు వైపే ప్రభుత్వం మొగ్గు చూపించినట్లు స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే.. గత ఏడాది డిసెంబర్ 27వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లను రాయితీతో చెల్లించేందుకు అవకాశమిచ్చారు. తొలుత పదిహేను రోజులపాటు అవకాశమిచ్చిన పోలీసులు ఆ తర్వాత జనవరి 10 నుంచి ఈ నెలాఖరు వరకు పొడిగించారు.

# శభాష్ పోలీస్ అంటూ భక్తుల ప్రశంసలు

- **తప్పిపోయిన చిన్నారిని అమ్మవడికి చేర్చిన ఏఎస్ఐ**
- **తప్పిపోయిన పసిపాప ను తల్లిదండ్రులకి అందించిన వన్ టౌన్ ఏఎస్ఐ కోళ్ల శ్రీనివాస్**
- **ఏఎస్ఐ కోళ్ల శ్రీనివాస్ కు అభినందనలు తెలిపిన ఉత్సవ కమిటీ నిర్వాహకులు స్థానిక ప్రజలు**

**భీమవరం, జనవరి 31 (శ్రీచక్ర) :**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 60 జాతర వార్షికోత్సవ ల్లో బుధవారం రాత్రి ఉత్సవాలను తిలకించడానికి వచ్చిన ఉండి మండలం పాములపర్రు గ్రామం వాస్తవ్యులు గంధం జగన్ మోహన్ రావు శ్రీమాధవి ల 2 సం కుమర్తె అన్విసత వారి పాపను ప్రక్కన నుంచోపెట్టి షాపింగ్ చేయడంతో తీర్థంలో జనం తాకిడి ఎక్కువగా ఉండడంతో పాప నడుచుకుంటూ వెళ్ళి తప్పిపోవడంతో ఆ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న వన్ టౌన్ ఏఎస్ఐ కోళ్ల శ్రీనివాస్ కంట పడడంతో వెంటనే ఆ పాపను తీసుకుని ఆ ప్రాంతమంతా వారి తల్లిదండ్రుల కోసం అన్వేషించిన ఎవరు కనపడకపోవడంతో శ్రీ మావుళ్ళమ్మ దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ ఔట్ పోస్ట్ వద్దకు తీసుకువచ్చి మావుళ్ళమ్మ కళావేదిక వద్ద మైక్ లో అనౌన్స్మెంట్ చేశారు. ఏఎస్ఐ కోళ్ల శ్రీనివాస్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ కు విషయం తెలియజేసి ఆ ప్రాంతంలో తల్లిదండ్రుల కోసం వెతక సాగారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అప్పటికే ఆ ప్రాంగణంలో లబో దిభో అని ఏడుస్తూ పరుగు పరుగున పోలీస్ అవుట్ పోస్టుకు రావడంతో ఏఎస్ఐ కోళ్ల శ్రీనివాస్ ఏడుస్తున్న ఆ చిన్నారి పాపను వారి తల్లిదండ్రులకి అప్పగించారు. అనంతరం తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందించారు. ఇంతమంది భారీ జనాల్లో నా కంటపడకపోతే మీరు ఇబ్బంది పడే వారిని పిల్లలను ఎక్కడికైనా తీసుకువెళ్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులు భీమవరం వన్ టౌన్ ఏఎస్ఐ కోళ్ల శ్రీనివాస్ అభినందనలు ముంచెత్తారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ కోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ గతంలో కూడా చాలామంది పిల్లలు అటు ఇటుగా తప్పిపోయారని వాళ్లకు వారి పిల్లలను అప్పగించడం జరిగిందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ అడబాల శ్రీనివాస్ నేతృత్వంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా ప్రతిరోజు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశామని ఎక్కడైనా అనుమానితులు ఉంటే మా పోలీస్ అవుట్ పోస్ట్ లో తెలియజేయాలని నిత్యం పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఏఎస్ఐ టి దేవరాజ్ కానిస్టేబుల్స్ వెంకట్రామ లు బందోభస్త్ నిర్వహించారు.





# 1902 నంబర్‌కి ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదంటున్న బాధితులు

- **ఫిర్యాదుదారునికి సంబంధం లేకుండా సమాచారం తెలిపిన హౌసింగ్ శాఖ డీఈ**
- **సమస్యలు పరిష్కరించకుండానే పరిష్కరించామని తప్పుడు సమాచారమిచ్చిన హౌసింగ్ శాఖ డిఈ**

**సంగం, జనవరి 31 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్ జి కి పరిష్కారం కాకుండా ఉంటే ప్రభుత్వపరంగా 19 02 నెంబర్ కి ఫోన్ చేసి అర్జీని రియోపన్ చేయించి పరిష్కారం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం . గ్రామీణ ప్రాంతాల్లో సంబంధించి జగనన్న పక్క గృహాలకు సంబంధించి మెటీరియల్ పై విచారణ చేయించాలంటే ఆరు నెలలుగా లబ్ధిదారులంతా ఫిర్యాదులు చేస్తున్న హౌసింగ్ శాఖలో మాత్రం ఆ శాఖ అధికారులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన కొనసాగిస్తున్నారే తప్ప లబ్ధిదారులకు న్యాయం చేయడం లేదని ఆవేదన చెపుతున్నారు. డిసెంబర్ రెండో తేదీన హౌసింగ్ శాఖ పిడికి స్పందన కార్యక్రమంలో లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. 23 రోజుల పరిష్కారం అవుతుందని అధికారులు తెలిపారు. ఆ శాఖ అధికారులు లబ్ధిదారునికి



బదులు ఫోర్జరీ సంతకాలు చేసి సమస్య పరిష్కరించాము అంటూ లబ్ధిదారునికి సమాచారం తెలిపారు. సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది పరిష్కరించని అధికారులు. తమ సమస్య పరిష్కారం కాలేదంటూ లబ్ధిదారులు 1902 కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదులో భాగంగా ఫోర్జరీ సంతకం పై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని. అలాగే ప్రభుత్వ సిమెంటు పక్కదారి పట్టిన దానిపై కూడా విచారణ జరిపి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది. జనవరి 23వ తేదీ లోపు మీ సమస్య పరిష్కారం అవుతుందని 1902 అధికారులు లబ్ధిదారులకు సమాచారం తెలిపారు. ఈ ఫిర్యాదును డివిజనల్ అధికారి డి ఈ కి పంపించడం జరిగింది. హౌసింగ్ శాఖ డిఇ లబ్ధిదారులను బెదిరించి. బేస్ మట్టం వరకు ఆగిపోయిన ఇళ్లను ఫోటో తీసుకొని దానికి సంబంధించిన మెటీరియల్ ఇచ్చామని. సమస్యను పరిష్కరించామని లబ్ధిదారులైన దళితులను మోసం చేస్తూ తప్పుడు సమాచారాన్ని1902. ఇచ్చారని లబ్ధిదారులు



ఆరోపణలు చేస్తున్నారు. ఇక్కడ అధికారులు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లబ్ధిదారులు ఆరోపణలు చేస్తున్నారు. ఫిర్యాదుదారుని విచారిస్తూ ఒక ఫోటో తీయాలి. ఫిర్యాదుదారుడు ఒప్పుకున్నట్లు రాజీ అయితే మరో ఫోటో తీసి పెట్టాలి. తనకు సమతంగా ఒప్పుకొని ఫిర్యాదుదారుడు రాసి ఇచ్చినటువంటి లెటర్ ఎండార్స్మెంట్ గా ఇక్కడ పెట్టాల్సి ఉంది. ఇలాంటి ఏమీ జరగకుండానే సమస్య పరిష్కరించామని హౌసింగ్ తీయి ఎలా ఇస్తారని స్థానిక లబ్ధిదారులు ఆరోపణలు చేస్తున్నారు.

**నేడు కలెక్టర్ ని విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్న లబ్ధిదారులు..**

హౌసింగ్ శాఖలో ప్రభుత్వ సిమెంట్ పక్కదారి పట్టిందని అనేక పత్రికలో కథనాలు వచ్చిన. ఆ శాఖ అధికారులు ఎటువంటి స్పందన లేకపోవడంతో విజిలెన్స్ అధికారులకు జిల్లా కలెక్టర్కు ఫ్రియాదో చేస్తామని లబ్ధిదారులు తెలిపారు.

# జయహో బీసీ కార్యక్రమం





- **బీసీల ద్రోహి జగన్**
- **మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్**

**ఉదయగిరి/కలిగిరి, జనవరి 31 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం లోని కలిగిరి మండలంలో ప్రధాన పట్టణంలో తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు,తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు కలిగిరి, జలదంకి మండలాల నాయకుల తో కలిసి జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ ల ద్రోహి జగన్ అని,ఎన్నికల సమయంలో బిసిలకు మాయమాటలు చెప్పినా జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసిలకు ద్రోహం చేశారన్నారు. ముఖ్యంగా బీసీలను టార్గెట్ చేస్తూ అనేక అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, అచ్చం నాయుడు తదితరులు ఎందరో బీసీలను మండల నాయకులను జిల్లా నాయకులను వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ వారి అభివృద్ధికి వారి సంక్షేమానికి కృషి చేసినటువంటి ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. బీసీల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు బీసీలకు సబ్సిడీపై బర్రెలలోను, గొర్రెల లోన్లు, ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించడం, స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు, సబ్సిడీపై ట్రాక్టర్లు, సబ్సిడీపై కార్లు, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ ఇలా అనేక విధాలుగా బీసీ కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినటువంటి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని అన్నారు. అంతేకాకుండా చట్టసభల్లో మొట్టమొదటిగా తెలుగుదేశం పార్టీ బీసీలకు అవకాశం కల్పించి ఎంతో మందికి చట్టసభల్లో అవకాశం కల్పించి ఉన్నత పదవులు అందించిన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని తెలిపారు. అందువలన రాష్ట్రంలో బీసీలు అందరం ఏకమై అలాగే నియోజకవర్గంలో బీసీలంతా ఏకమై భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు జరిగిన తెలుగుదేశం పార్టీని ఆ కండ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ బిసిల కోసమే పుట్టిందని అందువలన మన తెలుగుదేశం పార్టీని మనమే ఏకమై గెలిపించుకొని చరిత్ర సృష్టించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసుకోవాలని అలాగే నియోజకవర్గంలో బొల్లినేని వెంకట రామారావు గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల కన్వీన బిజ్జం కృష్ణారెడ్డి, జలదంకి మండల కన్వీనర్ మధు రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజం రాఘవేంద్ర, కలిగిరి మండల జనరల్ సెక్రెటరీ కాకు మహేష్, రైతు అధ్యక్షులు పొన్నూరు భాస్కర్ రెడ్డి,జిల్లా యాదవ సాధికారక కన్వీనర్ రవీంద్ర బాబు, పట్నం వెంకటేశ్వర్లు, ఉషా మాల్యాద్రి, చంద్రమౌళి,భాస్కర్,సర్పంచ్ లు, మాధవ్,మొక్క బాబు,తెలుగు యువత అధ్యక్షులు మదన్,వేములపాటి మణి, తదితర కలిగిరి జలదంకి బీసీ నాయకులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

# బాధ్యతగా విధులు నిర్వర్తించాలి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

- **అంగన్ వాడీ నియామకపత్రాలు అందచేసిన ఎమ్మెల్యే**



**ఆత్మకూరు నియోజకవర్గం, జనవరి 31 (శ్రీచక్ర) :**

అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందచేస్తూ చిన్నారులకు అవసరమైన నూతన విషయాలను నేర్పిస్తూ అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు మండలాల నుండి నూతనంగా ఉద్యోగాలు పొందిన ఒక అంగన్ వాడీ కార్యకర్త, 9 మంది సహాయకులకు నియామక మత్రాలను ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్ రెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భిణీల వంటి వారి బాధ్యతను మీకు అప్పగిస్తున్నారని, క్రమం తప్పకుండా వారికి సూచనలు, సలహాలు అందించడంతో పాటు పౌష్టికాహారం అందచేసే విధంగా చూడాలని అన్నారు. ప్రతి చిన్నారికి అవసరమైన విద్యాబుద్దులు నేర్పి వారిని పాఠశాలల్లో చేర్చే విధంగా బాధ్యతలు తీసుకోవాలని, మా తరపున ఏదైనా సహాయం అవసరమైతే అడగాలని, చిన్నారుల, బాలింతలు, గర్భవతుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# అనారోగ్య బాధితుడుకు ఆర్థిక సహాయం

- **అందించిన కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్**



**ఉదయగిరి, జనవరి 31 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండలంలోని కృష్ణంపల్లి గ్రామానికి చెందిన దుగ్గినబోయిన వంశీ రోడ్డు ప్రమాదంలో నడుము విరిగి ఆర్థిక సమస్యతో ఇబ్బంది పడుతున్నటువంటి విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యుల ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు రామ్మోహన్, ఆదిలక్ష్మమ్మ, అజయ్, వెంకటమ్మ, బ్రహ్మానాయుడు, రవి మరియు ట్రస్టు సభ్యులు కిరణ్ చౌదరి, జల్సాయాదవ్, హరీష్ యాదవ్ పాల్గొన్నారు

# నిరుపేదలకు కంటి అద్దాలు పంపిణీ చేసిన కాకర్ల ట్రస్ట్

- **నిరుపేద అభాగ్యులకు కంటిచూపు పరీక్షలతో పాటు అద్దాలు పంపిణీ**
- **కాకర్ల ట్రస్ట్ అధినేత తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్**




**ఉదయగిరి/వింజమూరు, జనవరి 31 (శ్రీచక్ర) :**

వింజమూరు మండల పరిధిలో గల పంచాయితీ లైన గుండెమడకల లో ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు,కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఉచిత మెగా క్యాంప్ నిర్వహించి అందులో భాగంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 35 మందికి కంటి చూపు సమస్యలు గుర్తించడంతో వారందరికీ ఉచితంగా కంటి అద్దములు బుధవారం నాడు పంపిణీ చేశారు .పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ చేయూతనిస్తున్న కాకర్ల సురేష్ గొప్ప నాయకుడని ప్రశంసిస్తూ పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి. శ్రీనివాసులు, ప్రభాకర్ నాయుడు, మధుగారు, ట్రస్ట్ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలికి కలెక్టర్ కుట్టు మిషను పంపిణీ

**ఒంగోలు టౌన్, జనవరి 31 (శ్రీచక్ర) :**

దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. ఇందుర్తి నగర్ నివాసి దివ్యాంగురాలైన పావణికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా సంస్థ చైర్మన్ షేక్ మహబూబ్ మోటార్‌తో కూడిన కుట్టు మిషను వితరణ చేశారు. ప్రకాశం భవన్ ఆవరణలో అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ.. పావణి దివ్యాంగురాలైనప్పటికీ స్వశక్తితో బతకాలనే సంకల్పంతో కుట్టు మిషను ఇప్పించమని కోరిందన్నారు. దోస్తి ఫౌండేషన్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆమెకు కుట్టు మిషను అందించడం అభినందనీయమన్నారు. దోస్తీ ఫౌండేషన్ వారిని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ.. తమ సంస్థ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పావణి దివ్యాంగురాలైనప్పటికీ ఆమె కుటుంబ పోషణ కోసం కుట్టు పని నేర్చుకున్నదన్నారు. తనకు మిషను అందిస్తే తన కుటుంబాన్ని పోషించుకుంటానన్న ఆమె ఆత్మ విశ్వాసం చూస్తే శభాష్ అనిపించిందన్నారు. అందుకే 10 వేలు విలువ చేయు మోటార్ తో కూడిన కుట్టు మిషను కలెక్టర్,ఇతర అధికారుల చేతుల మీదుగా అందించడం తమకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మెప్మా పిడి రవి కుమార్, వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ అర్చన,సంఘ సేవకులు మారెళ్ళ సుబ్బారావు, ప్రజా రచయిత డాక్టర్ మొగిలి దేవ,నత్తల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రునికి అండగా నిలిచిన పలువురు దాతలు



**పామూరు, జనవరి 31 (శ్రీచక్ర) :**

పామూరు గ్రామానికి చెందిన బొజ్జ దాసు డీవీ పాలెం వద్ద రోడ్డు ప్రమాదం లో తలకి బలమైన గాయాలు అవటం వలన గుంటూరు అమరావతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు, బ్రెయిన్ సర్జరీ చేయాలనీ వైద్యులు తెలపటంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించిన మాదిగ ఉద్యోగ సమాఖ్య మండల అధ్యక్షులు రాచూరి ఏలియా సోషల్ మీడియా ద్వారా విషయం తెలియపరచి 80,000 రూపాయలు సేకరించి కుటుంబ సభ్యులు కి అందజేశారు. క్షతగాత్రునికి ఆర్థిక సహాయం చేసిన వారిలో పామూరు మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి 10,000 రూపాయలు చట్టుమడుగు వైసీపీ నాయకులు గంటా రమణయ్య 20,000 రూపాయలు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సామజిక కార్యకర్త జొన్నలగడ్డ గోవిందయ్య 5,000, కనిగిరి జూనియర్ కాలేజీ లెక్చరర్ గూడూరి రాజేంద్ర 3000 అదేవిదంగా పామూరు ప్రాంత వాసులు, మాదిగ ఉద్యోగ సమాఖ్య కనిగిరి నియోజకవర్గ ఉద్యోగులు, మాదిగల ఆత్మీయ కలయిక సభ్యులు, టెంట్ హౌస్ వర్కర్స్, ఎస్సి పాలెం యువత అందరు ఉన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ ఆర్ జోసెఫ్, బాబు, జయకుమార్, చిన్న, భాస్కర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాల ఆదిరెడ్డిని కలిసిన శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘ బృందం



**కనిగిరి, జనవరి 31 (శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా వైసిపి అధికార ప్రతినిధి రాజాల ఆదిరెడ్డిని శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం బృందం బుధవారం ఆయన ఇంటికి వెళ్లి కలిశారు. సంస్థ సంఘం అధ్యక్షుడు దోసపాటి నరసయ్య మరియు దివ్యంగా బృందం రాజాల ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేసిన వ్యక్తి రాజాల ఆదిరెడ్డి అని ఆయన మంచి మనిషి మృదు స్వభావం సేవ భావం కలవారు ఆదర్శమూర్తి అయినటువంటి రాజాల ఆది రెడ్డి ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకోవాలని మాలాంటి వారికి ఎంతో మందికి సహాయపడాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని దివ్యాంగులు అందరూ తెలియజేశారు. తదుపరి దివ్యంగా సంఘం అధ్యక్షులు మరియు దివ్యంగా బృందం కలిసి రాజాల ఆది రెడ్డి కి చిరు సత్కరం చేశారు. ఈ సందర్భంగా రాజాల ఆదిరెడ్డి మీడియా మిత్రుల సమావేశంలో మాట్లాడుతూ దివ్యాంగులకు నా వంతు సహాయ సహకారాలు వెల్లవేల ఉంటాయని అలాగే శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల ఆశ్రమానికి సహాయం అందజేస్తానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు యం.ఏడుకొండలు, అండ్రా మనోహర్, మరియు కనిగిరి మండల దివ్యాంగుల అధ్యక్షులు పాలూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఇంద్రకంటి దేవ సహాయం, సభ్యులు వేమవరపు కిషోర్, ఇండ్ల వెంకట్ రమణయ్య, హారికట్ల ఆచారి, బల్లారపు నరసయ్య శ్రీధర సాయి తదిదారులు పాల్గొన్నారు.

## గోశాల లోగోను ఆవిష్కరించిన డాక్టర్ ముక్కు కవిత



**పామూరు, జనవరి 31 (శ్రీచక్ర) :**

టిడిపి నాయకులు మెడబలిమి వెంకట్రావు ఆధ్వర్యంలో మన్నేరు గ్రామంలో ఏర్పాటు చేసిన గోశాలను టిడిపి కనిగిరి ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సతీమణి ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ముక్కు కవిత లోగో ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ కొండారెడ్డి, ఉండేలా పిచ్చిరెడ్డి, గుదే నాగేశ్వరరావు, ఆవుల నరసింహారావు, సాయి ప్రతాప్ సింహ, పలువురు గ్రామస్తులు లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోట ఎంపీడీవో కార్యాలయంలో "జగనన్నకు చెబుతాం "కార్యక్రమం



**కోట, జనవరి 31(శ్రీచక్ర) :**

కోట మండలంలో స్థానిక ఎంపీడీవో కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని ఎంపీడీవో భవాని,తాహాసిల్దార్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆర్టీసీ దుకాణాలు తొలగింపు విషయంపై ఆర్డీవోతో చర్చించారు, అదేవిధంగా నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన వైసీపీ యువనేత నేదురు మళ్ళీ హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సాగరమాల రోడ్డు బాధితులు అయినటువంటి పలువురు రైతులుకు పరిహారం అందలేదని,నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామం నుండి విశ్వనాధపుర అగ్రహారం గ్రామానికి రోడ్డు మరమ్మతులు చేయాలని గూడూరు ఆర్డీవో దృష్టికి తీసుకురావడం జరిగింది. అంతేకాకుండా సిద్ధవరం పంచాయతీ సర్పంచ్ ఇంగిలాల.సుజాతమ్మ భర్త వైసీపీ సీనియర్ నాయకులు ఇంగ్లాల రామయ్య పలు విషయాలను ఆర్డిఓ కిరణ్ కుమార్ తో మాట్లాడారు. అదేవిధంగా పలువురు గ్రామస్తులు పలు సమస్యలపై ఆర్డిఓ ని కలిశారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి వో వాణి,డి ఎల్ పి ఓ వెంకటరమణ,ఎంపీపీ దాసరి.అంజమ్మ,జడ్పిటి దాసరి.కోటయ్య,తాహాసిల్దార్ పద్మావతి,ఎంపీడీవో భవాని, పంచాయితీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటలో ఘనంగా నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి వర్ధంతి



**కోట, జనవరి 31(శ్రీచక్ర) :**

కోట మండలంలో నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి 35వ వర్ధంతి వేడుకలను శ్రీ కోటమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ నల్లపరెడ్డి.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మొట్టమొదటగా నల్లపరెడ్డి. గోపాల్ రెడ్డి విగ్రహం వద్ద నల్లపురెడ్డి అభిమానులు ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించారు. అంతేకాకుండా నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్ద పలువురు పేదలకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది.

**కోట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ..**

కోట మండలంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు నల్లపరెడ్డి.గోపాల్ రెడ్డి వర్ధంతి వేడుకల సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు దువ్వూరు. శ్రీనివాసులు రెడ్డి,వాకా. విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్తికేయ మినరల్స్ అధినేత రాయపు.సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు వెంకట కృష్ణయ్య,కోట యువ నాయకులు మీజూరు. చంద్ర,తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య మరియు మిత్రుల ఆత్మీయ పరిచయ కార్యక్రమంను విజయవంతం చేయండి

- తడికమల్ల సుబ్బారావు, తెలుగు యువత కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు



**పామూరు, జనవరి 31 (శ్రీచక్ర) :**

నాలుగో తేదీ ఆదివారం ఆర్యవైశ్య యంగ్ మాన్ అసోసియేషన్ కళ్యాణమండపం నందు జరుగు ఆర్యవైశ్య మరియు మిత్రుల ఆత్మీయ పరిచయ కార్యక్రమమును విజ యవంతం చేయాలని తెలుగు యువత కనిగిరి నియోజక వర్గం అధ్యక్షులు తడికమల్ల సుబ్బారావు తెలి పారు. బుధవారం స్థానిక తెలుగు యువత కార్యాలయం నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో పుట్టి పెరిగి ఉన్నత విద్యను అభ్యసించి ఈ ప్రాంత ప్రజలకు గతంలో శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు కనిగిరి నియో జకవర్గం లో పలు అభివృద్ధి పనులు చేసి తన సామర్థ్యం నియోజకవర్గ ప్రజలకు తెలిపిన డాక్టర్ ముక్కున నరసింహారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవు తున్నారని ఆయన అన్నారు. అధికారంలో లేకున్నా ఉచిత నేత్ర వైద్య శిబిరాలు, అన్న క్యాంటీన్ లను నిర్వహిస్తూ నియోజకవర్గ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్న డాక్టర్ ఉగ్ర కు పట్టణంలోని ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులను, మరియు ఇతర సామాజిక వర్గ మిత్రులను పరిచయం చేసే ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దామచర్ల సమక్షంలో వైసీపీ ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరిక



**ఒంగోలు టౌన్, జనవరి 31 (శ్రీచక్ర) :**

ఒంగోలు నగరంలోని బుధవారం సాయింత్రం టీడీపీ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులు 38వ డివిజన్ కు చెందిన కొట్టె వెంకటేశ్వర్లు మరియు 29వ డివిజన్ కు చెందిన పోతం శెట్టి దుర్గా ప్రసాద్ తో పాటు సుమారుగా 100 కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి రావడం జరిగినది..చేరిన వారికి జనార్దన్ తెలుగుదేశం పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు, చేరిన వారు మాట్లాడుతూ మా మద్దతు జనార్దన్ కే అని 2024లో ఒంగోలు ఎమ్మెల్యే గా మావంతు గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఒంగోలు అభివృద్ధి కోసం మీరంతా పార్టీలోకి రావడం చాలా సంతోషకరం అని వారికి తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## కోటలో త్వరలో ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు

**కోట, జనవరి 31(శ్రీచక్ర) :**



త్వరలో ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం సంఘం ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని ఆర్యవైశ్య నాయకులు గునిపూడి.నందా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట మండల పరిధిలో అనేకమంది పేదలు ఆర్యవైశ్యులుగా ఉన్నారని అన్నారు. అంతేకాకుండా పలు సమస్యల పరిష్కారం కోసం ఆర్య వైశ్యులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండడానికి ఆర్యవైశ్యులతో కలిసి చర్చలు జరుపుతామన్నారు.

# ఆర్టీసీ వద్ద దుకాణాల తొలగింపుపై జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

● గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ తో మాట్లాడుతున్న నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి

**కోట, జనవరి 31(శ్రీచక్ర) :**




గత రెండు నెలలుగా పంచాయతీ నుండి నోటీసులు దుకాణదారులకి జారీ చేసినా కూడా ఆర్టీసీ దుకాణాల తొలగింపు పై జాప్యం ఏమిటని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ని నిలదీశారు. ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలోని ఎంపీడీవో కాన్ఫరెన్స్ హాలు నందు ఏర్పాటుచేసిన జగనన్నకి చెబుదాం అనే కార్యక్రమంలో ఆర్టీసీ దుకాణాలను తక్షణమే తొలగించాలని నల్లపరెడ్డి. వినోద్ కుమార్ రెడ్డి గూడూరు ఆర్డీవో కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి గూడూరు ఆర్డీవో తో మాట్లాడుతూ ఆర్టీసీ దుకాణాలను తొలగించాలని హైకోర్టు నుంచి ఉత్తర్వులు జారీ చేసినా,అదేవిధంగా స్థానిక కోట పంచాయితీ నుండి నోటీసులు జారీ చేసినా కూడా దుకాణదారులు నిమ్మకు నీరెత్తినట్టినట్లు ఉండడం విడ్డూరంగా ఉందని వివరించడం జరిగింది. అంతేకాకుండా ఆయా దుకాణాలను తొలగించి నూతనంగా కొత్తవారికి గాని, లేదా ప్రాతిపదికన పాత వారికి గాని లేదా పంచాయతి కి అప్పజెప్పాలన్నారు.అదేవిధంగా ఆర్టీసీ దుకాణాలను తొలగించమని వాకాడు సిఐ,కోట ఎస్ఐ ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శులకు కోర్టు నుండి ఆర్డర్ లు వచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు పట్టించుకోవడంలేదని ఆర్డిఓ తో చెప్పారు.అనంతరం ఆర్డీవో స్పందించి తక్షణమే ఆర్టీసీ దుకాణాల తొలగింపు పై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో భవాని,పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు కు తెలియజేశారు.

## ఆర్డీవో గారు రోడ్డు రహదారికి మరమ్మతులు ఏర్పాటు చేయాలి....!

● నెల్లూరుపల్లి కొత్తపాలెం సర్పంచ్ బందిల.ప్రసన్న, గ్రామస్థులు ఆవేదన

**కోట, జనవరి 31(శ్రీచక్ర) :**



కోట మండలంలోని నెల్లూరు పల్లి కొత్తపాలెం గ్రామము నుండి విశ్వనాధపుర అగ్రహారం గ్రామానికి వెళ్లే రోడ్డు రహదారి సరిగా లేనందున జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో కిరణ్ కుమార్ కి వైసీపీ యువ నాయకులు నేదురుమల్లి. హరిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇటీవలన వచ్చిన తుఫాను కారణంగా రోడ్డు మరమ్మతులకు గురైందని, దీంతో అనేకమంది వాహనదారులు నానా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గూడూరు ఆర్డీవో కి వివరించారు.అంతేకాకుండా ఈ రహదారి వల్ల వాహనదారులకు ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.ఈ రోడ్డు రహదారి విషయమై పలుసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా ఎలాంటి స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందని నెల్లూరు పల్లి.కొత్తపాలెం యువ నాయకులు నేదురుమల్లి.హరిచంద్ర రెడ్డి వాపోయారు.ఇప్పటికైనా గూడూరు ఆర్డీవో స్పందించి రోడ్డు రహదారి విషయంపై చర్యలు తీసుకుని తక్షణమే రాకపోకలకు అంతరాయం కలగకుండా పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు శానంపూడి.గోపాల్ రెడ్డి స్థానిక గ్రామస్తులు ఉన్నారు.

## తిరుపతి ఎంపీ అభ్యర్థి రేసులో ఎన్ రమేష్ బాబు

**వరదయ్యపాలెం, జనవరి 31(శ్రీచక్ర) :**



తిరుపతి ఎంపి అభ్యర్థి రేసులో నాలుగూరు రమేష్ బాబు పార్టీ పెద్దల ఆశీసులతో ముందంజు రెసులో ఉన్నట్టు సమాచారం. ప్రస్తుతం ఉన్న ఎంపి మద్దెల గురుమూర్తి సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా పార్టీ అధిష్టానం తీర్మానించింది. తిరుపతి ఎంపిగా కోనేటి ఆదిమూలంకి టికెట్ కేటాయించిగా ఆయన తిరస్కరించడం జరిగింది. ప్రస్తుతం ఎంపి టికెట్ కొత్త వ్యక్తులకు పార్టీ కోసం, కష్టపడినా నాయుకులకు, కార్యకర్తలు కు ఇవ్వాలని పార్టీ పెద్దలు,అధిష్టానం, నిర్ణయించడం జరిగింది.ఎంపి టికెట్ రేసులో నాలుగూరి రమేష్ బాబు తెర పైకి వచ్చి నట్టు సమాసారం రమేష్ బాబుకు జిల్లాలో బంధు వర్గం, స్నేహితులు,నాయుకులు, కార్యకర్తలు పార్టీ పెద్దలు ఉండడం తో ఎంపి టికెట్ రేసులో రమేష్ బాబు పేరు వినిపిస్తుందడం గమనార్హం.

## టీడీపీ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న డాక్టర్ చందన స్రవంతి

● మండలంలో విస్తృతంగా పర్యటన

**వరదయ్యపాలెం, జనవరి 31(శ్రీచక్ర) :**



వరదయ్యపాలెం మండలంలో సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకురాలు డాక్టర్ చందన స్రవంతి, ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసి, తాను తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నానని, రాష్ట్ర అధిష్టానం సూచన మేరకు వరదయ్యపాలెం లోని టిడిపి నాయకులను కలిసి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు పి యుగంధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దశరధన్ , సీనియర్ నాయకులు పి.బాలసుందరం, క్లస్టర్ ఇంచార్జ్ పి నిర్మల్, మాజీ మండల అధ్యక్షులు జయచంద్ర నాయుడు నరసరాజు, ఎక్స్ ఎంపీపీ భారతి, మైనారిటీ నాయకులు నవాబ్, ముని భూషణమ్మ ,సురుటుపల్లి పాలకమండలి మాజీ సభ్యులు మధు నాయుడు, చిన్నపాండూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆదిశేషయ్య ,రమేష్ నాయుడు, బి దశరధయ్య, తిరుపతి జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి డా, ఎస్ నాగరాజు, పాండూరు కు చెందిన తెలుగుదేశం నాయకులు ప్రతాపరెడ్డి, యుగంధర్ రెడ్డి ,సురేష్ రెడ్డి, సర్పంచ్ కవితా కృష్ణయ్య, వి బాబు, తదితరులను కలిసి తమను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన స్రవంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎంపిక రాష్ట్ర ప్రజలకు ఆవశ్యకమని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కట్టుబడి పని చేయాలని ఆమె సూచించారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్డీవో కిరణ్ కుమార్

**గూడూరు, జనవరి 31(శ్రీచక్ర) :**



ఎన్నికల విధుల్లో భాగంగా జరిగిన బదిలీలో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్గా లక్ష్మీషాను ప్రభుత్వం నియమించింది. బుధవారం నూతనంగా భాద్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ లక్ష్మిషాని తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయంలో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మి షా గూడూర్ ఆర్డీవో కిరణ్ కుమార్ కు ఒక ధన్యవాదాలు తెలిపారు.

## సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిములం దిష్టి బొమ్మ తగలబెట్టిన వరదయ్యపాలెం వైసీపీ నాయకులు



**వరదయ్యపాలెం, జనవరి 31(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని కలిసిన అనంతరం పెద్దిరెడ్డి పై చేసిన వ్యాకలకు ఆగ్రహం వ్యక్తం చేసి దిష్టి బొమ్మ తగలబెట్టిన వైసీపీ నాయకులు.దిష్టిబొమ్మ తగలబెట్టిన అనంతరం మీడియా ముందు మాట్లాడటానికి సుముఖత చూపని మండల ప్రధాన నాయకులు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డీ, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డీ, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చంద్రా రెడ్డీ, సింగల్ విండో అధ్యక్షులు హరిబాబు, శ్రీధర్ రెడ్డీ, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి సునీల్,శివ,బాస్కర్ రెడ్డీ,ఓడూరు ఉజ్వల రెడ్డీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు టీడీపీలో భారీగా చేరికలు



**గూడూరు, జనవరి 31(శ్రీచక్ర) :**

గూడూరుమండలం,తిరువెంగలాయపల్లి గ్రామం లో వైసీపీ కి చెందిన 100 కుటుంబాలు టీడీపీ లో మాజీ ఎమ్మెల్యే పాశం ఆధ్వర్యంలో చేరడంజరిగింది.వారిని మహాజనసైన్యం అధ్యక్షులు చేవూరు సురేంద్ర ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన-మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ,వైసీపీ పార్టీ లో అరాచకాలు, అక్రమాలు చూసి తట్టుకోలేక టీడీపీ లో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుంది అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా టీడీపీ లోకి చేరికలు ఉంటాయని తెలిపారు.టీడీపీలో చేరిన వారిలో మాతంగి హరిబాబు, దయాకర్ రావు, గోపి, వెంకటకృష్ణయ్య, వెంకటరమణ,పెంచలయ్య,పరంధామయ్య, పట్టపు రమణయ్య తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,మండలం పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,నాయకులు రాధాకృష్ణ రెడ్డి,బుజ్జా నాగేశ్వరరావు,ఏసుపాక పెంచలయ్య,మాతంగి వెంకటయ్య,యల్లసిరి నాగార్జున,తదితరులు పాల్గొన్నారు.

## సాగరమాల రోడ్డు భూములపై అర్హులైన బాధితులకు న్యాయం చేయాలి

● అండగా ఉంటానని నేదురుమల్లి.హరిశ్చంద్రారెడ్డి బాధితులకు హామీ



**కోట, జనవరి 31(శ్రీచక్ర) :**

నెల్లూరు పల్లి కొత్తపాలెం పంచాయితీ పరిధిలో ఉన్న సాగరమాల రోడ్డు కి చెందిన పలువురు రైతులకు న్యాయం జరిగేలా వైసిపి యువ నాయకులు నేదురుమల్లి.హరిచంద్రారెడ్డి గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో విలేకరులతో మాట్లాడుతూ సాగరమాల భూములకు ఒకరి భూములు కి రావలసిన నగదు మరొకరికి రావడం, అర్హులైన రైతులకు సాగరమాల రోడ్డు పరిహారం అందలేదని పలువురు రైతులు నేదురుమల్లి.హరిచంద్రా రెడ్డి వద్ద ఆందోళన వ్యక్తం చేశారు.దీనితో స్పందించిన నేదురుమల్లి.హరిచంద్రా రెడ్డి గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ తో మాట్లాడడం జరిగింది.అంతేకాకుండా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సాగరమాల రోడ్డు బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది.దీనితో నెల్లూరు పల్లి కొత్తపాళెం గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రజాదీవెనలే వైసీపీకి కొండంత అండ



**వరదయ్యపాలెం, జనవరి 31(శ్రీచక్ర) :**

తిరుపతి ఎంపీ గురుమూర్తిని కలిసిన వరదయ్యపాలెం మండల వైసీపీ నాయకులు. వరదయ్య పాలెం మండలంలోని సచివాలయం జేసీఎస్ కన్వీనర్, వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ కే వెంకటయ్య (చిన్న) సింగల్ విండో చైర్మన్ హరి బాబు రెడ్డి, జిల్లా వైసీపీ కార్యనిర్వాహక సభ్యులు బందిలి సురేష్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మండలం లో పలువురు సర్పంచ్ లు. మాజీ సర్పంచ్ లు. మరియు వైసీపీనాయకులు తిరుపతి ఎంపీ కార్యాలయం నందు తిరుపతి ఎంపీ గురుమూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గం లోని వైసీపీ పార్టీ పరిస్థితులపై చర్చించారు.రానున్న ఈ ఎన్నికలలో వైసీపీ గెలుపుకోసం అందరూ కలసి, సమిష్టి కృషి తో పని చేసి జగనన్న ను ముఖ్యమంత్రి చేయడానికి, సత్యవేడు లో గురుమూర్తి ని ఎమ్మెల్యే గా గెలిపించుకునేందుకు కృషి చేయాలని నిర్ణయ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యామాలాదేవి, యూత్ ప్రెసిడెంట్ వినోద్ యాదవ్, తొండూరు సర్పంచ్ రమణయ్య,సి ఎల్ ఎన్ పల్లి సర్పంచ్ దుడ్డు వేణుగోపాల్, చిలమత్తూరు సర్పంచ్ కిషోర్ ముస్లింపాలెం సర్పంచ్ మల్లంగ్(ఆలీ),,చిన్న పాండూరు సర్పంచ్ సుబ్రహ్మణ్యం.రాచర్ల సర్పంచ్ దనంజయాలు. తోన్నం బట్టు సర్పంచ్ సురేష్. చిన్న పాండూరు ఉప సర్పంచ్ మహేంద్ర, కంబాకం సచివాలయం కన్వీనర్ తులసి , మండల చేనేత నాయకుడు మాచర్ల శేఖర్. బత్తల వల్లం గిరి రెడ్డి.లక్ష్మి పురం రమణయ్య,కళత్తూరు చక్కరల గురవయ్య, పెద్ద పాండూరు సురేష్, తోన్నం బట్టు మాజీ సర్పంచ్ మునస్వామి, కళత్తూరు గిరి. రాచర్ల ప్రతాప్, అక్కర పాకం రమేష్, తొండ సురేష్, భూషణం,ఒడ్డిపాలెం సుబ్బరాయులు,దయాకర్. వరద, చిలమత్తూరు రెడ్డి వెంకటేష్, శివి చక్రవర్తి, చిరంజీవి,తొండూరు శివ, అయ్యవారిపాలెం వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ లింక్‌లో అధిక విద్యుత్ మీటర్లు

- అధిక మీటర్లుతో పింఛను రాక గిరిజనుని ఇబ్బందులు
- కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా ప్రదక్షణలు



**వరదయ్యపాలెం, జనవరి 31(శ్రీచక్ర) :**

వరదయ్యపాలెం మండలం కేంద్ర కార్యాలయాలకు కూత వేటు దూరంలో నివసిస్తున్న గిరిజనుడు కోట్లపాటి గోపి అర్హత ఉన్నా పింఛను అందుకోలేక పోతున్నాడు. 2023 నుండి పింఛనుకు అర్హులు అయినప్పటికీ సుమారుగా 16 విద్యుత్ మీటర్లు వీరి పేరుపై ఆధార్ లింక్ కావడంతో పింఛను అర్హత కోల్పోయారు.స్థానిక ఇందిరానగర్ సచివాలయ సిబ్బంది సి13 వార్డు వాలంటీర్ భారతి ప్రత్యేక చొరవతో 8 విద్యుత్ మీటర్లు తప్పించారు. ఇంకనూ 8 విద్యుత్ మీటర్లు తొలగించాలిసి ఉంది.కానీ ఆ మీటర్లు ఎవరి పేరుపై ఉన్నది తెలుస్తుంది కానీ ఆ మీటర్లు ఏ ప్రాంతంలో ఉందో కనిపెట్టడం కష్టంగా మారిందని సచివాలయ సిబ్బంది తెలిపారు.దీనివల్ల గిరిజనుడు ఇప్పటివరకు పింఛన్ 39,000/- రూపాయలు కోల్పోయారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకం చెపుతున్నప్పటికి,కొందరి విద్యుత్ మీటర్ ఏదో ఒక ఆధార్ కు లింక్ చేయడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడి ఉంటుందని వాపోతున్నారు.విద్యుత్ కార్యాలయం చుట్టు తిరిగి తిరిగి విసిగిపోయిన గోపి చేసేదేమి లేక తన తలరాత అనుకుని ఆవేదన చెందారు.ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు,సచివాలయ సిబ్బందికి సహకరించి,గోపి పేరుపై ఉన్న విద్యుత్ మీటర్లను తొలగిస్తే కానీ ఇతనికి పింఛను వచ్చే పరిస్థితి లేదు.గ్రామ సభలు జరిగే సందర్భంలో అన్ని శాఖల అధికారులు హాజరైతే ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపవచ్చు.గ్రామ సభల్లో ముఖ్య శాఖల అధికారులు గైర్హాజరు కావడం,ఇలాంటి పేద వారికి శాపంగా మారుతుంది.ఈ విషయంపై మండల,జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ చూపి సమస్యకు పరిష్కారం చూపగలిగితే సచివాలయ వ్యవస్థకు సార్ధకత.

# మీలో ఒకడిగా ఉంటా : చింత



**బాలాయపల్లి, జనవరి 31(శ్రీచక్ర) :**

మీరు ఆశీర్వదిస్తే మీలో ఒకడు లా ఉంటూ మీకు సేవ చేసుకుంటానని తిరుపతి మాజీ ఎంపీ డాక్టర్ చింతామణి పేర్కొన్నారు. బుధవారం బాలాయ పల్లిలో వెంకటగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పంట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగ డపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. మీరు ఆశీర్వదిస్తే మీతో ఉంటూ మీకు సేవ చేసుకుంటామన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారకులకు వస్తే ప్రతి మహిళకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శి. నాగభూషణం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన ఉండాలి



**బాలాయపల్లి, జనవరి 31(శ్రీచక్ర) :**

ప్రతి ఒక్కరకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఈఓఅర్ డి శ్రీని వాసులుపేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డతూ. ఉచిత న్యాయ సహాయం, గృహహింస చట్టం, మెంటెయినెన్స్, న్యాయ సేవా సంస్థ అందించే సేవలతో పాటు పలు చట్టాలపై అవగాహన కల్పించారు.చట్టాలపై అవగాహన ఉండడంవల్ల ఇటువంటి అనర్ధాలు ఉండమ న్నారు చట్టాలపై అవగాహన లేకపోవడంతో పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు ప్రతి ఒక్కరకి చట్టాలపై అవగాహన ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీతోనే జనం సత్యవేడు సమన్వయకర్త మద్దిల గురుమూర్తి

**నారాయణ వనం, జనవరి 31(శ్రీచక్ర) :**

సత్యవేడు నియోజకవర్గం, నారాయణవనం మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి సమావేశానికి భారీ ఎత్తున ప్రజా ప్రతినిధులు తరలివచ్చారు.స్థానిక మండల కార్యాలయంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో వారి సమస్యలను తెలియజేసారు. కొండలచెరువు గ్రామంలో సబ్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేస్తామని గురుమూర్తి తెలియజేసారు. నారాయణవనం మండలంలో పూల సాగు చేసేందుకు అనుకూలమైన ప్రదేశమని ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్ (ఎఫ్.పి.ఓ) ఏర్పాటుపై అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారిని కోరారు.అలాగే పవర్ లూమ్స్ వలన పవర్ బిల్ ఎక్కువగా వచ్చి సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్న చేనేత కార్మికుల సమస్యని ఇది వరకే వెంకటగిరి సామాజిక సాధికార యాత్ర సందర్బంగా తీర్మానం చేయడం జరిగిందని,ఈ సమస్యపై మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలియజేసారు. అలాగే మిగిలిన సమస్యలని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులని గురుమూర్తి ఆదేశించారు. సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజుల కాలంలో తన పదవిని అడ్డు పెట్టుకొని పైరవీలు చేసుకొన్న ఆదిమూలం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని పార్టీ గౌరవించి అతనికి సముచిత స్థానం కల్పించిన తర్వాత కూడా పార్టీ పెద్దలపై అవాకులు చవాకులు పేలుస్తున్నాడని ఇది ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. పచ్చపురుగు కాటుకు మందే లేదని చంద్రబాబు దృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకొన్న ఎవరూ బాగుపడ్డ దాఖలాలు లేవని ఈ విషయాన్నీ ఆదిమూలం త్వరలోనే తెలుసుకొంటాడని అన్నారు. అతనికి సత్యవేడు నియోజకవర్గ ప్రజలే బుద్ధి చెప్పేరోజు త్వరలోనే ఉందన్నారు. అతను పార్టీ మారినా కూడా అతనితో కలిసి పార్టీ మారేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితి నెలకొందని తెలిపారు. పార్టీని నమ్మి పార్టీ వెంట నడిచే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సత్యవేడు నియోజకవర్గ ప్రజలు ఉన్నారని మరో సారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణవనం ఎంపిపి దివాకర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సొరకాయలు, జేసిఎస్ కన్వీనర్ కోనేటి బాబు, వైస్ ఎంపీపీ శివశంకర్, కో అప్షన్ సభ్యుడు మణిరెడ్డి, డీసీసీబి డైరెక్టర్ ఉరప్ప, కైలాసకోన ఆలయ కనిటీ చైర్మన్ సుబ్రమణ్యం, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పీఆర్ డీఈ మధుసూదన్, ఎంపీడీఓ కృష్ణమూర్తి, తహసీల్దార్ ప్రమీల, అన్ని శాఖల మండల అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







# తిరుపతి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ షా

- జిల్లాను అన్ని శాఖల సమన్వయంతో ప్రగతి పథంలో నడిపిస్తాం: జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా

**తిరుపతి, జనవరి 31(శ్రీచక్ర) :**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి జిల్లాలో కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, జిల్లాను అన్ని శాఖల సమన్వయంతో ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా అన్నారు. నేటి బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ చేరుకున్న లక్ష్మీ షా గారికి అర్చకులు వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలుకగా, జెసి శుభం బన్సల్, డిఆర్ఓ పెంచల కిషోర్ వెంట రాగా కలెక్టర్ ఛాంబర్ నందు లక్ష్మీ షా తిరుపతి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఆర్డీఓ లు, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు జిల్లా కలెక్టర్ కు పుష్ప గుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో, తిరుపతి జిల్లాలో కలెక్టర్ గా ప్రజలకు సేవలు అందించుటకు నాకు అవకాశం ఇస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు, తిరుమల బాలాజీ కొలువైన తిరుపతి జిల్లాలో కలెక్టర్ గా పనిచేయడం ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు. తిరుమల, తిరుపతి కి ఎంతో చారిత్రక ప్రాముఖ్యత, ప్రాశస్త్యం ఉన్నదని, జిల్లా ప్రగతి ఒక్కరితో సాధ్యం కాదని ఇది అన్ని శాఖల సమన్వయంతో సాధ్యమని, జిల్లా యంత్రాంగాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి పేద ప్రజానీకానికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పనిచేయడం ఎంతో ఛాలెంజ్ గా తీసుకొని ఎన్నికల కమిషన్ నిబంధనలు, ఆదేశాలమేరకు పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుతో పాటు తిరుపతి జిల్లాలో ప్రోటోకాల్ బాధ్యతలను కూడా సమర్ధవంతంగా ప్రజా ప్రతినిధులు, టీటీడీ చైర్మన్, ఈఓ, ఎస్పీ తదితరులతో సమన్వయం చేసుకొని చేపడతామని తెలిపారు. జర్నలిజం ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా మరియు పాత్రికేయులు కళ్ళు మరియు చెవులుగా నిర్మాణాత్మక విమర్శ, ఫీడ్ బ్యాక్ తో సమ సమాజ నిర్మాణానికి తోడ్పడేలా ఉండాలని వారు కోరారు. అనంతరం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి గారిని కలెక్టర్ మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిశారు.



# ఎన్‌బికేఆర్‌ఐ ఎస్టీలో ముగిసిన శిక్షణా తరగతులు




**కోట, జనవరి 31(శ్రీచక్ర) :**

కోట మండల పరిధిలోని విద్యానగర్ ఎన్ బి కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో వాద్వాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు నేటితో ముగిశాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కేసి వినయ్ ప్రోగ్రాం మేనేజర్,స్వాతి పుత్ర మాస్టర్ ట్రైనర్ వాద్వానీ ఫౌండేషన్ తరపున పాల్గొన్నారు.ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అధ్యాపకులకు గ్లోబల్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి విజయ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ వాద్వానీ ఫౌండేషన్ తో చేసుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా గత మూడు రోజులుగా ఆధ్యాపకులను ఎంప్లాయిమెంట్ స్కిల్స్ అనే అంశంపై ట్రైనింగ్ ఇచ్చారని, ట్రైనింగ్ పొందిన అధ్యాపకులు రాబోయే రోజుల్లో 3,4 సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు వద్వానీ ఫౌండేషన్ తరపున శిక్షణ ఇస్తారని తెలియజేశారు.ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.



# స్త్రీ,శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యం



**బాలాయపల్లి, జనవరి 31(శ్రీచక్ర) :**

రక్తహీనతతో పిల్లలు, గర్భవతులు బాలింతలు మరణాలు తగ్గించడమే లక్ష్యంగా ఆరోగ్య శాఖ సిబ్బంది పని చేయాలని జీల్లా టాస్క్ ఫోర్స్ డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కామకూరు,బాలాయ పల్లి జయంపు సచివాలయం పరిధిలో రక్తహీనత ఉన్న పిల్లలను గర్భవతులను గుర్తించి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గర్భవ తులు రక్తహీనత వల్ల కాన్పు సమయంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల గర్భవతు లను గుర్తించి వారికి రక్తహీనత తగ్గే మాత్రలను పంపిణీ చేయాలని ఆదేశించారు. మనం బాధ్యతగా చేస్తే పేదలు రక్తహీనతతో ఎటువంటి మరణాలు లేకుండా పోతాయని తెలియజేశారు. మండలంలోని అన్ని సచివాలయం వైద్ధ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. అనంతరం హెచ్ బి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి నాగేంద్ర కుమార్, డి పి హెచ్ ఎన్ ఓ బేబి రాణి, డిపిఓ ప్రకాష్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య శాఖ అధికారిని ప్రమీల సూపర్వైజర్ రాజేశ్వరి, ఏ ఎన్ ఎంలు మునింద్ర,మేరి,మహిత, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# ఇళయరాజాకు మోహన్‌బాబు పరామర్శ



ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కుమార్తె, గాయని భవతరణి (47) ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. భవతరణి మృతి పట్ల సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు, ఇళయరాజా అభిమానులు ఆమెకు సంతాపం ప్రకటించారు. ఇక కూతురు పోయిందన్న బాధలో ఉన్న ఇళయరాజాను సినీ ప్రముఖులు కలిసి ఓదార్చుతున్నారు. తాజాగా టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు కూడా సతీసమేతంగా వెళ్లి ఇళయరాజాను పరామర్శించి ధైర్యం చెప్పారు. భవతారణి ఇక లేదు అనే వార్త వినగానే నా హృదయం ముక్కలైంది. కుమార్తె మరణంతో విషాదంలో మునిగిపోయిన ఇళయరాజాకు అతని కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ విషాద పరిస్థితులను తట్టుకునే శక్తిని ఇళయరాజాకు అతని కుటుంబానికి ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అంటూ మోహన్ బాబు రాసుకోచ్చాడు.

---


# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'భక్షక్'




బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతుంది. అయితే ఈసారి థియేటర్‌లో కాదు నేరుగా ఓటీటీలో. భూమి ప్రధానపాత్రలో నటిస్తున్న తాజా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'భక్షక్' ఈ సినిమాకు పులకిత్ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బాద్‌షా సొంత బ్యానర్ రెడ్ చిల్లీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై షారుక్‌ఖాన్, గౌరీఖాన్‌లు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 9 నుంచి ప్రీమియర్ కానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. వసతి గృహాల్లో ఉండే అనాథ అమ్మాయిలు అత్యాచారానికి గురవుతుండగా.. ఈ మాఫియాను అక్కడున్న ఒక లోకల్ రౌడీ నడిపిస్తుంటాడు. అయితే ఈ మాఫియాను బయటపెట్టే ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ వైశాలి (భూమి) పాత్రలో ఇందులో కనిపించనుంది. ఇక బాలికలు, మహిళలపై జరుగుతున్న నేరాలను వైశాలి ఎలా గుర్తించింది? ఆధారాలతో సహా వాటిని ఎలా బయటపెట్టింది. ఈ క్రమంలో ఆమెకు ఎదురైన సవాళ్లు ఏంటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. పుల్కిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంజయ్ మిశ్రా, ఆదిత్య శ్రీవాస్తవ, సాయి తమ్‌హంకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# గేమ్‌ఛేంజర్ విడుదలపై అస్పష్టత

**చెర్రీ అభిమానుల్ల నిరాశ**




రామ్ చరణ్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'సినిమాపై అభిమానులలో భారీగా అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో మొదలైనా, రిలీజ్ విషయంలో ఇంకా ఓ క్లారిటీ రావడం లేదు. ఈ మూవీ ఎప్పుడెప్పుడు విడుదల అవుతుందా? అని మెగా అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, వారి ఆశలు ఇప్పట్లో నెరవేరేలా కనిపించడం లేదు. కొద్ది వారాల క్రితం 'సలార్' సినిమా చూసేందుకు వచ్చిన నిర్మాత దిల్ రాజు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ డేట్ లాక్ చేసినట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 2024లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. వినాయక చవితి కానుగా విడుదల చేస్తామని ప్రకటించారు. అయితే, తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ సినిమా ఆ డేట్ కు విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఓజిసినిమా సెప్టెంబర్ 27న విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో 'గేమ్ ఛేంజర్' విడుదల వాయిదా పడే అవకాశం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దసరా కానుకగా ఈ సినిమాను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ పై వారి నుంచి ఓ ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



# రొమాంటిక్ కామెడీ సీరిస్‌గా మిస్ పర్ఫెక్ట్

బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ నటించిన వెబ్ సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో లావణ్య త్రిపాఠీ హీరోయిన్ గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీ రోల్ చేసింది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'మిస్ పర్ఫెక్ట్' స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో నేను రోహిత్ అనే క్యారెక్టర్‌లో అభిజిత్ నటిస్తున్నాడు. చాలా లేజీ పర్సన్ గా కనిపిస్తా. జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బు కోసం ఉద్యోగం చేస్తుంటాడు గానీ అదీ సీరియస్ గా తీసుకోడు. రోహిత్ కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయడం. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడు. నా రియల్ లైఫ్ లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్ ను చాలామందిని చూశాను. నా ఫ్రెండ్స్ కూడా అలాంటి వాళ్లు ఉన్నారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక, బయటకు వచ్చి బిజినెస్ తో రిస్క్ చేయలేక ఆ సంఘర్షణలో ఉండిపోతారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకుంటే అది 30-35 ఇయర్స్ లోనే చేయాలి. 40 దాటిన తర్వాత మీరు రిస్క్ చేయాలన్నా చేయలేరు. అప్పుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయి. 'మిస్ పర్ఫెక్ట్' అనేది రొమాంటిక్ కామెడీ సిరీస్. ఏదైనా కథ విన్నప్పుడు నేను చేయగలనా, నాకు సెట్ అవుతుందా అనేది ఆలోచిస్తా. మనకు నచ్చునివి చేసి రిలీజ్ చేయడం ఈజీ. కానీ ఆడియెన్స్ కు నచ్చదు. వాళ్లు ఏదో చేసేస్తే చూసే ట్రెండ్ ఇప్పుడు లేదు. మనకు సెట్ అయ్యే మూవీ, క్యారెక్టర్ చేస్తేనే ఆదరిస్తున్నారు. బయటి వాళ్లకు నేను బాగా సెలెక్టివ్ అనుకున్నా సరే వచ్చిన అవకాశాలన్నీ ఒప్పుకోవడం లేదు. ఫిలింమేకర్స్ గా, యాక్టర్స్ గా మేము ముందు ఆ కథను పూర్తిగా నమ్మాలి. కన్విక్షన్ తో రూపొందించాలి. బ్యాడ్ కంటెంట్ ను ఆడియెన్స్ ఇష్టపడే పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం లేదు. ఈ వెబ్ సిరీస్ మంచి రోమ్ కామ్, అయితే ఇందులో ఫన్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఒక అపార్ట్ మెంట్ లో కొన్ని క్యారెక్టర్స్ మధ్య జరుగుతుంది. క్యారెక్టర్స్ మధ్య నవ్వించే డైలాగ్స్ ఉంటాయి. ప్లెజంట్ గా ఎంటర్ టైనింగ్ గా ఎపిసోడ్స్ వెళుతుంటాయి. లావణ్య త్రిపాఠీ నటన అంటే నాకు ఇష్టం. తను మంచి కోస్టార్. ఆమెతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉండేది. మా మధ్య చాలా ఫన్నీ సీన్స్ ఉంటాయి. ఈ సీన్స్ చేసే క్రమంలో మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం. నేను, తను దాదాపు ఒకే టైమ్ లో కెరీర్ స్టార్ట్ చేశాం. అయితే లావణ్య నాకంటే ఎక్కువ సినిమాల్లో నటించింది. నేను ఈ సిరీస్ చేయడం మా ఇంట్లో వాళ్లకు కూడా హ్యాపీనెస్ ఇచ్చింది. లావణ్య యాక్టింగ్ ను మా ఫ్యామిలీ మెంబర్స్ కూడా ఇష్టపడతారని అన్నాడు.

# ఖుదా-గవా కోసం నానా తంటాలు

**బిగి బితో నటించడానికి ఒప్పుకోని శ్రీదేవి**



బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్‌తో కలిసి పనిచేయడానికి హీరోయిన్స్ అంతా ఆసక్తి చూపించేవారు. కానీ ఒకానొక సందర్భంలో శ్రీదేవి మాత్రం అమితాబ్‌తో నటించడానికి ఇష్టపడలేదట. ఆ సమయంలో శ్రీదేవిని ఒప్పించడానికి అమితాబ్ చేసిన పని గురించి ఇప్పటికీ బాలీవుడ్ ప్రేక్షకులు మాట్లాడుకుంటారు. అమితాబ్ బచ్చన్, శ్రీదేవి కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రమే 'ఖుదా గవా'. ఇద్దరి కెరీర్‌లో ఇదొక బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలిచింది. 'ఖుదా గవా' కంటే ముందు కూడా శ్రీదేవి, అమితాబ్‌లకు హిట్లు ఉన్నాయి. వీరిద్దరూ ఆ సమయంలో తమ కెరీర్‌లోని పీక్ స్టేజ్‌లో ఉన్నారు. కానీ 'ఖుదా గవా'లో నటించడానికి ముందుగా శ్రీదేవి అంగీకరించలేదట. శ్రీదేవి సినీ కెరీర్ గురించి, తన పర్సనల్ లైఫ్ గురించి సత్యర్థ్ నాయక్ అనే రైటర్ ఒక పుస్తకాన్ని రాశారు. అదే 'శ్రీదేవి – ది ఎటర్నల్ స్క్రీన్ గాడెస్'. ఈ పుస్తకంలో 'ఖుదా గవా' సినిమా సమయంలో జరిగిన ఆసక్తికర విషయాన్ని కొరియోగ్రాఫర్ సరోజ్ ఖాన్ రివీల్ చేసిన విషయాన్ని రాశారు. తనతో సినిమాలో నటించడానికి శ్రీదేవి సిద్ధంగా లేనందుకు తనను ఒప్పించడం కోసం ఒక ట్రక్ నిండా పువ్వులను పంపించారట అమితాబ్ బచ్చన్. ఆ ట్రక్‌పై 'శ్రీదేవిని పువ్వులతో పూజిస్తున్నాను' అని రాశారట. ఇది చూసి సెట్‌లో ఉన్నవారంతా ఆశ్చర్యపోయారని సరోజ్ ఖాన్ గుర్తుచేసుకున్నారు. అప్పటికీ కూడా అమితాబ్‌తో కలిసి పనిచేయడానికి శ్రీదేవి ఒప్పుకోలేదట. 'ఖుదా గవా'లో తన పాత్రకు అంతగా ప్రాధాన్యత లేదని శ్రీదేవి ఫీల్ అయ్యారట. తర్వాత అమితాబ్ బచ్చన్‌తో నటించడానికి శ్రీదేవి ఒక కండీషన్ పెట్టారట. తన భార్య లేదా కూతురి పాత్ర అయితేనే అమితాబ్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంటానని శ్రీదేవి చెప్పారట. అలా 'ఖుదా గవా' సినిమా చుట్టూ ఎన్నో ఆసక్తికర కథనాలు ఉన్నట్టు సత్యర్థ్ నాయక్.. తన పుస్తకంలో చెప్పుకొచ్చారు. 1992లో ఈ సినిమా షూటింగ్ అఫ్ఘానిస్తాన్‌లో జరిగింది. అప్పట్లో ఆ దేశానికి ప్రెసిడెంట్‌గా ఉన్న మహమ్మద్ నజీబుల్లా.. 18 రోజులు షూటింగ్‌కు సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. బచ్చన్ ఫ్యామిలీకి ఈ సెక్యూరిటీ చాలా అవసరమని ఆయన భావించారట. అన్ని ఇబ్బందుల మధ్య షూటింగ్ జరుపుకొని, 1992లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఖుదా గవా' బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. దీంతో శ్రీదేవి, అమితాబ్ బచ్చన్ జంటకు కూడా మంచి మార్కులు పడ్డాయి. అందుకే వీరిద్దరిని కలిసి క్యాస్ట్ చేయడం కోసం మేకర్స్ క్యూ కట్టారు. కానీ అందులో కొన్ని సినిమాలకు మాత్రమే శ్రీదేవి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**